


# ఎల్లో సింగం
YELLOW SINGAM
డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి
సంపుటి: 1 | సంచిక: 222 | పేజీలు 14 | వెల 4/- | బుధవారం 30 జూలై 2025




## అభివృద్ధికి వెలుగు
# ఏపీ సముద్ర తీరం



- సింగపూర్ సీఈఓలతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు
- 1053 కిలోమీటర్ల తీరంతో పోర్టులు
- పరిశ్రమలకు విస్తృత అవకాశాలు
- లాజిస్టిక్స్ వ్యయం తగ్గించి, డ్రై పోర్టులు, ఇన్‌లాండ్ వాటర్ వే రవాణా అభివృద్ధి
- షిప్ బిల్డింగ్, క్రూయిజ్ టూరిజం రంగాల్లో పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఏపీ పెట్టుబడి సౌకర్యాలు

*టెక్నాలజీ, మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ లీడర్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా సాగుతోంది. ఎయివేషన్ నుంచి క్వాంటం వ్యాలీ వరకూ, డేటా సెంటర్ల నుంచి ఫుడ్ ప్రాసెసింగ్ వరకూ %-% ప్రముఖ సంస్థలతో పెట్టుబడులపై కీలక చర్చలు జరిపారు. అమరావతికి మళ్లీ అంతర్జాతీయ మద్దతు లభించగా, విశాఖను డిజిటల్ గేట్‌వేగా అభివృద్ధి చేయడానికి దృఢ సంకల్పాన్ని ప్రకటించారు. "స్వర్ణాంధ్ర 2047" దిశగా గ్లోబల్ మద్దతు సమీకరించేందుకు ఇది తొలి బలమైన అడుగు.*



## ఏపీ అభివృద్ధికి
# సింగపూర్ గ్లోబల్ భాగస్వామ్యం

- దేశాధ్యక్షుడు షణ్ముగరత్నంతో సీఎం చంద్రబాబు సమావేశం
- మాజీ ప్రధాని లీ సైన్‌తోనూ సీఎం భేటీ
- అంతర్జాతీయ నేతలతో కలిసి సాగే ఏపీ అభివృద్ధి
- నాలెడ్జ్ ఎకానమీ, సెమికండక్టర్లు, పునరుత్పాదక ఇంధన రంగాల్లో భాగస్వామ్యం
- అమరావతి మోడల్‌పై సింగపూర్ విశేష ఆదరణ
- ఏపీ-సింగపూర్ వ్యాపార సంబంధాలు మరింత బలోపేతం

# డేటా డెస్టినేషన్‌గా ఏపీ: సీఎం

- త్వరలో విశాఖలో గూగుల్ డేటా సెంటర్
- 41 అంతర్జాతీయ కంపెనీలతో సీఎం చర్చలు
- 2026లో క్వాంటం వ్యాలీ ఏ అమరావతి
- ఏపీ పెట్టుబడులకు ఉత్తమ గమ్యం
- టీసీఎస్, కాగ్నిజెంట్, ఇతర దిగ్గజాల దృష్టి ఏపీపైనే
- సింగపూర్‌లో పారిశ్రామికవేత్తల రౌండ్ టేబుల్‌లో సీఎం చంద్రబాబు

## సింగపూర్‌తో లాజిస్టిక్ కారిడార్
# కాకినాడ-మచిలీపట్నం-కృష్ణపట్నం

- ఏపీ తీరంలో సమగ్ర పారిశ్రామిక అభివృద్ధి
- ప్రపంచ ప్రమాణాల చమురు రిఫైనరీ నిర్మాణం
- జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్ సందర్శన
- సింగపూర్ భాగస్వామ్యం ద్వారా ప్రగతి
- భారతీయ పారిశ్రామిక అభివృద్ధికి కొత్త దిశ



# విశాఖలో గ్రీన్ ఎనర్జీ
# డేటా సెంటర్

- ఏపీ కొత్త ఐటీ హబ్ వైపు అడుగు
- గ్లోబల్ పెట్టుబడిదారులతో రాష్ట్ర భాగస్వామ్యం
- పర్యావరణ అనుకూల డేటా సెంటర్ అభివృద్ధి
- ఆధునిక మౌలిక సదుపాయాల ఏర్పాటు
- భారత్‌లో ఎస్‌టి టెలీమీడియా కార్యకలాపాల విస్తారం: మంత్రి లోకేష్
- 550 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్లు
- ఎస్‌టీ టెలీ మీడియా ఇన్వెస్టిమెంట్స్ హెడ్ రీతూ మెహ్లావత్‌తో మంత్రి లోకేష్

## సాంకేతికత అభివృద్ధికి
# ఏపీ గమ్యస్థానం

- విస్తృత ఆసియా మార్కెట్ కోసం ఆంధ్రప్రదేశ్
- ఐటి, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్ శక్తివంతం
- ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ వాతావరణం
- ప్రముఖ సంస్థల పెట్టుబడులు
- ఎలక్ట్రానిక్స్ రంగంలో వేగవంతమైన అభివృద్ధి
- నూతన ఆవిష్కరణలకు మద్దతు
- బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్

# ఏపీలో క్రియేటివ్ విప్లవం

*క్రియేటర్ అకాడమీకి సుదీర్ఘ భాగస్వామ్యం*
*- మంత్రి లోకేష్*

- క్రియేటివ్ ఎకోసిస్టమ్ కోసం కొత్త అధ్యాయం
- టెజారాక్ట్, యూట్యూబ్ అకాడమీలతో భాగస్వామ్యం
- సృజనాత్మక కంటెంట్ అభివృద్ధికి మద్దతు
- గూగుల్ సాంకేతిక సహకారం: నైపుణ్యాలు, శిక్షణ, వనరులు
- ఆర్థికాభివృద్ధికి క్రియేటివ్ ఇన్నోవేషన్ ప్రోత్సాహం

# జీవితాన్ని మార్చే మార్గం.. యువతకు 'ప్రజానాడి' సందేశం



- మత్తు పదార్థాల ముప్పు గురించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన
- సామాజిక బాధ్యతతో నడిచే యువత కోసం 'ప్రజానాడి'



# అభివృద్ధికి వెలుగు
# ఏపీ సముద్ర తీరం

- సింగపూర్ సీఈఓలతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు
- 1053 కిలోమీటర్ల తీరంతో పోర్టులు
- పరిశ్రమలకు విస్తృత అవకాశాలు
- లాజిస్టిక్స్ వ్యయం తగ్గించి, డ్రై పోర్టులు, ఇన్‌లాండ్ వాటర్ వే రవాణా అభివృద్ధి
- షిప్ బిల్డింగ్, క్రూయిజ్ టూరిజం రంగాల్లో పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఏపీ పెట్టుబడి సౌకర్యాలు



**సింగపూర్, జూలై 29(ఎల్లో సింగం):** సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ కంపెనీల సీఈఓలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలను వివరిస్తూ... రాష్ట్రంలో సుదీర్ఘతీరప్రాంతం ఏపీకి అతిపెద్ద వనరు అని ప్రత్యేకంగా వివరించారు. రాష్ట్రంలో మారిటైం ఆపరేషన్స్, మౌలిక వసతుల కల్పనపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే ప్రణాళికల్లో భాగంగా..తాము పోర్టుల నిర్మాణం, పోర్ట్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. ఈ మేరకు పక్కా ప్రణాళికలు ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో 1053 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం వెంబడి 6 ఆపరేటింగ్ పోర్టులు ఉన్నాయని...మరో నాలుగు కొత్త పోర్టులు రానున్నాయని వెల్లడించారు. లాజిస్టిక్ ఖర్చులు తగ్గించాలనేది ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించడంతో పాటు డ్రై పోర్టు నిర్మాణం వంటి వాటిపై ఆలోచనలు చేస్తున్నామని చంద్రబాబు వివరించారు. ఇన్ లాండ్ వాటర్ వేస్ ద్వారా కూడా సరుకు రవాణా చేపట్టేలా ఆలోచనలు చేస్తున్నామన్నారు. దీంతోపాటు టూరిజానికి పెద్ద పీట వేస్తున్నామని.. ఈ ప్రణాళికల్లో భాగంగా క్రూయిజ్ టూరిజానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు.

**తీర ప్రాంతం... పెట్టుబడులకు గమ్యస్థానం**

రాష్ట్రంలో సుదీర్ఘ తీర ప్రాంతం ఉండడాన్ని తాము ఓ అవకాశంగా మలుచుకునేందుకు అన్ని కోణాల్లో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. తమ రాష్ట్రానికి ప్రకృతి ఇచ్చిన వరాన్ని రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన వనరుగా మార్చుకునేలా ఆలోచనలు చేస్తున్నామని సీఎం చెప్పారు. షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణానికి కూడా ఏపీలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని స్పష్టం చేశారు. దీని ద్వారా ఆర్థిక కార్యకలాపాలు పెరగడానికి ఉపయోగ పడుతుందని చంద్రబాబు చెప్పారు. పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలు ప్రణాళికతో వస్తే...అన్ని రకాలుగా సహకరిస్తామని సీఎం చెప్పారు. శ్రీ సిటీకి దగ్గర లోనే 5 పోర్టులు అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. ఈస్ట్ కోస్ట్ ప్రాంతంలో కొత్త పోర్టులతో అనేక అవకాశాలు వస్తాయనే అంశాన్ని సీఈఓల దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. తీర ప్రాంతంలో పెట్టుబడులకు ఇది సరైన సమయమని...ప్రభుత్వ పాలసీలు పరిశీలించాలని.. ప్రోత్సాహకాలు ఇస్తామని చంద్రబాబు వెల్లడించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని ఏపీలో అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడిదారులకు సహకరిస్తామని.. వారి పెట్టుబడికి ఎలాంటి నష్టం ఉండదని సీఎం భరోసా ఇచ్చారు. పాపులేషన్ ఇన్ ఇండియా, బిజినెస్ ఇన్ ఇండియా, గ్రోన్ ఇన్ ఇండియా అనే విషయాన్ని గుర్తించాలని చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పరిశ్రమల ప్రతినిధులతో నిత్యం అందుబాటులో ఉంటారని...పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తల కోసం సహకరించేందుకు సిద్ధంగా ఉంటారని సీఎం చెప్పారు. అనుమతులు ఆలస్యం అయ్యే ప్రసక్తి ఉండదని.. ఆలస్యమైతే డీమ్డ్ టుబి విధానాన్ని కూడా అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఏపీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సింగపూర్‌తో లాజిస్టిక్ కారిడార్
# కాకినాడ-మచిలీపట్నం-కృష్ణపట్నం

- ఏపీ తీరంలో సమగ్ర పారిశ్రామిక అభివృద్ధి
- ప్రపంచ ప్రమాణాల చమురు రిఫైనరీ నిర్మాణం
- జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్ సందర్శన
- సింగపూర్ భాగస్వామ్యం ద్వారా ప్రగతి
- భారతీయ పారిశ్రామిక అభివృద్ధికి కొత్త దిశ




**సింగపూర్, జూలై 29(ఎల్లో సింగం):** ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలోని కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం పోర్టులను కలుపుతూ పారిశ్రామిక-లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ పోర్టులను అనుసంధానంతో పాటు, పోర్టులకు సమీపాన ప్రపంచశ్రేణి చమురు రిఫైనరీ ఏర్పాటు కానుందని సీఎం అన్నారు. సింగపూర్ లో మూడో రోజు పర్యటనలో భాగంగా ప్రతిష్టాత్మక జురాంగ్ పెట్రో కెమికల్ ఐ ల్యాండ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రుల బృందం సందర్శించింది. జురాంగ్ ఐల్యాండ్ లో సింగపూర్ సృష్టించిన సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టు సహా ఇతర మౌలిక సదుపాయాలను ముఖ్యమంత్రి బృందం పరిశీలించింది. సముద్రాన్ని పూడ్చి నిర్మించిన దీవిలో సమీకృత పెట్రోకెమికల్ ప్లాంట్, ఇంధన కేంద్రాన్ని సింగపూర్ ఏర్పాటు చేసింది.

పెట్రో కెమికల్ ఐ ల్యాండ్ సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రి బృందానికి సుర్బానా జురాంగ్ డిప్యూటీ డైరెక్టర్ టియో ఎంగ్ కియాట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆండీలీ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి జురాంగ్ పెట్రో కెమికల్ కేంద్రాన్ని చూపించారు. వ్యూహాత్మకంగా ఈ కేంద్రం ఎంత కీలకమైన సేవల్ని అందిస్తోందన్న అంశాలను సీఎంకు వివరించారు. ఈ కేంద్రం ఏర్పాటు కోసం చేసిన ప్రణాళికల్ని , వివిధ యుటిలిటీ మోడల్స్ తో పాటు లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను ముఖ్యమంత్రికి చూపారు. పెట్రోకెమికల్ కేంద్రంలో ముడి చమురు ప్రాసెసింగ్ ప్రక్రియతో పాటు ఇతర ఉత్పత్తులైన పాలిమర్లు, ఇంధనాలు, స్పెషాలిటీ కెమికల్స్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రులకు వివరించారు. మొత్తం 3 వేల హెక్టార్ల సముద్రాన్ని భూమిగా మార్చి అంతర్జాతీయ ప్రమాణాలతో పెట్రో కెమికల్ హబ్ ను ఏర్పాటు చేసినట్టు జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్ అధికారులు తెలిపారు. ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నిర్మించినట్టు వివరించారు. ఈ భారీ ప్రాజెక్టులో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ తో పాటు సమీకృత భద్రతా వ్యవస్థలను కూడా ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. మరోవైపు ఏపీ పారిశ్రామిక ప్రగతిలో సింగపూర్ కంపెనీలు కూడా గ్లోబల్ పార్టనర్‌లుగా కలసి రావాలని ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యమంత్రితో జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్ ను మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్, ఏపీ ఉన్నతాధికారులు కూడా సందర్శించారు.

## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# ఏపీకి ఏఐ బూస్ట్

- సీఎం చంద్రబాబు సింగపూర్ మిషన్
- ఏఐ సింగపూర్‌తో భాగస్వామ్యం కోసం చంద్రబాబు కీలక చర్చలు
- వైద్యం, వ్యవసాయం, పౌరసేవల్లో ఏఐ వినియోగంపై దృష్టి
- విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో ఏఐ శిక్షణా కేంద్రాల ఏర్పాటు
- ఎయిర్‌టెక్ బూస్ట్ కోసం ఎస్ఐఎ ఇంజినీరింగ్‌కు పెట్టుబడి పిలుపు
- ఎంఆర్ఓ కేంద్రాల కోసం విశాఖ, కృష్ణపట్నం లక్ష్యంగా ఏపీ ప్రణాళిక
- డీప్ టెక్, స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఏపీకి గ్లోబల్ భాగస్వామ్యం
- ఏఐ సింగపూర్‌ను కంపెనీలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం



**సింగపూర్, జూలై 29(ఎల్లో సింగం):**
ఆంధ్రప్రదేశ్‌ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని దృఢ నిశ్చయంతో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సింగపూర్ పర్యటనలో ఇందుకోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పర్యటన 3వ రోజైన మంగళవారం ఏఐ సింగపూర్ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మోహన్ కంకణవల్లితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏఐ పరిశోధన, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతో ఏఐ సింగపూర్ భాగస్వామ్యంగా పని చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం అన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులకు ఏఐ శిక్షణా కార్యక్రమాలు, ఎక్స్‌చేంజ్ ప్రోగ్రాములు, స్కిల్ డెవలప్‌మెంట్ మాడ్యూల్స్ అమలు చేయాలని సీఎం ప్రతిపాదించారు. ముఖ్యంగా వైద్యం, వ్యవసాయం, విద్య, పౌర సేవల విషయంలో ఏఐ వినియోగంపై ఇరువురి మధ్య చర్చలు జరిగాయి. టెక్నాలజీ ప్రమోషన్, డీప్ టెక్, ఏఐ రంగంలో ప్రస్తుతం ఉన్న అవకాశాలపైనా చంద్రబాబు-కంకణవల్లి మధ్య చర్చ జరిగింది.

**ఎంఆర్ఓ కేంద్రం ఏర్పాటుపై చర్చలు :**

ఎస్ఐఎ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్‌జీ జాన్ లిన్ విలిన్‌తోనూ చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టుల నిర్మాణం, అభివృద్ధి ప్రణాళికలను జాన్ లిన్ విలిన్‌కు ముఖ్యమంత్రి వివరించారు. ఎంఆర్ఓ విధానం ద్వారా కొత్తగా నిర్మించే విమానాశ్రయ ప్రాజెక్టుల్లో భాగస్వామి కావాలని ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వ నూతనంగా తీసుకువచ్చిన పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి తెలిపారు. ముఖ్యంగా విమానయాన రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఏపీలో పర్యటించి పెట్టుబడులపై ఆలోచన చేయాలని సీఎం చెప్పారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎస్ఐఎ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తర్వలోనే రాష్ట్రానికి తమ కంపెనీ ప్రతినిధులను పంపిస్తామని చెప్పారు. ఎస్ఐఏ ఇంజినీరింగ్ వంటి సంస్థల అనుభవం, టెక్నాలజీని ఉపయోగించుకొని ప్రపంచ స్థాయి ఎంఆర్ఓ కేంద్రాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని... ఈ కేంద్రం ఏర్పాటుకు విశాఖపట్నం, కృష్ణపట్నం వంటి ప్రాంతాలు అనుకూలమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం

- సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన
- 2019 తర్వాత ఆగిన సహకారం పునరుద్ధరణ
- చంద్రబాబు సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలి
- ఏపీ అభివృద్ధికి సింగపూర్ సహకారం.. ఒక వెలుగు మార్గం
- వివిధ రంగాల్లో విస్తృత భాగస్వామ్యం
- టాన్సీకి ట్వీట్‌లో సీఎం చంద్రబాబు ధన్యవాదాలు

సింగపూర్, జూలై 29(ఎల్లో సింగం):
సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉన్న సమయంలోనే ఆ దేశ మానవవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సింగపూర్ మంత్రి చేసిన ప్రకటన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్ధంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశంపై ఎక్స్ హ్యాండిల్‌లో ట్వీట్ చేసిన ఆయన.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో ఏపీతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు.
వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనంలాంటి రంగాలు పెట్టుబడులకు అనుకూలమని టాన్సీ లెంగ్ పేర్కొన్నారు.
భారత్‌లో అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒకటైన ఏపీలో ఫుడ్ ఎంపైర్, ఎవర్ వోల్ట్‌లాంటి సింగపూర్ కంపెనీలు ఇప్పటికే ఏపీలో పెట్టుబడులు, కార్యకలాపాల విస్తరణకు ఆ సంస్థలు ఎదురు చూస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే పోర్టులు, గ్రీన్‌ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులతోపాటు భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించినట్టు సింగపూర్ మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. మరోవైపు 2014-2019లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి నాటి ప్రభుత్వంతో కలిసి పని చేశామని మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నిర్మాణ సహకారాన్ని అందించినట్టు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అమరావతిలో స్టార్టప్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సింగపూర్ కంపెనీలు స్విస్ ఛాలెంజ్ విధానంలో టెండర్ కూడా దక్కించుకున్నాయని గుర్తు చేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ సహకారం ఆగిపోయిందన్నారు. సింగపూర్ కన్సార్టియం కూడా అమరావతి ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చేసిందని టాన్ సీ లెంగ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమై ఏపీ అభివృద్ధిపై చర్చించినట్టు వెల్లడించారు. సీడ్ క్యాపిటల్ విషయంలో సింగపూర్ కన్సార్టియం పని చేయకున్నా.. ఏపీలో పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో సాంకేతిక సహకారం అందించటంతోపాటు ప్రపంచబ్యాంకులాంటి భాగస్వాములతో కలిసి ఏపీ అభివృద్ధి ప్రణాళికల్లో కలిసి పని చేస్తామని టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలని కోరుకుంటున్నట్టు సింగపూర్ మంత్రి ట్వీట్‌లో పేర్కొన్నారు.
ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం విలువైంది
వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్ సీ లెంగ్‌కు ఎక్స్ వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమన్నారు.
వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పని చేయడానికి టాన్ సీ లెంగ్‌తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పాదక రంగం, రెన్యూవబుల్ ఎనర్జీ, పోర్టులు, డిజిటల్, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పని చేసేందుకు ఈ చర్చలు దోహద పడతాయన్నారు.
90వ దశకంనుంచి సింగపూర్ ప్రభుత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం చాలా విలువైనదని సీఎం తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో.. ఆధునిక మౌలిక వసతుల కల్పనలో సింగపూర్ ప్రభుత్వం నుంచి సహకారం ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. కొన్ని పరిణామాలవల్ల సింగపూర్ భాగస్వామ్యంతో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇబ్బందులు ఎదురయ్యాయని సీఎం పేర్కొన్నారు. ఏపీలో అద్భుతమైన ప్రజాతీర్పుతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సంకల్పం తీసుకున్నామని, స్వర్ణాంధ్ర-2047 సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం వివరించారు. వివిధ రంగాల్లో సింగపూర్ దేశ విధానాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయన్నార. పట్టణ, గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేసుకున్న ప్రణాళికలకు సింగపూర్ తోడైతే ప్రజల ఆశలను నెరవేర్చగలమని సీఎం తన ట్వీట్‌లో ఆకాంక్షించారు. పరస్పరం గౌరవించుకుంటూ వివిధ రంగాల్లో అభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేద్దామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# 4వ రోజు సింగపూర్ సీఎం చంద్రబాబు పర్యటన

- పెట్టుబడి చర్చలు కొనసాగుతున్నాయి
- క్యాపిటాలాండ్‌తో రియల్ ఎస్టేట్, పార్క్‌లపై చర్చ
- ఎకో-టూరిజం, బయోడైవర్సిటీ అభివృద్ధి సమీక్ష
- ఎస్ఎంబీసీ బ్యాంక్‌తో ఆర్థిక అవకాశాలపై భేటీ
- టెమసెక్‌తో పబ్లిక్ ఇన్ఫ్రా, ఆరోగ్య రంగ సహకారం
- విదేశాంగ మంత్రితో భారత్-సింగపూర్ పెట్టుబడులు
- సెక్యూరిటీ, పోలీస్ శిక్షణపై చర్చ
- సెంబ్‌క్రాప్‌తో పునర్వినియోగ ఇంధన, నీటి ప్రాజెక్టులు

**సింగపూర్, జూలై 29(ఎల్లో సింగం):**



ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడంలోనూ, రాష్ట్రాభివృద్ధిలో అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం కోసం సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాల్గొవ రోజైన బుధవారం వివిధ సంస్థలు-సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు కొనసాగించనున్నారు.
ఉదయం 7:30 గంటలకు క్యాపిటాలాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) సీఈవో సంజీవ్ దాస్‌గుప్తాతో రియల్ ఎస్టేట్, అర్బన్ డెవలప్‌మెంట్, ఇండస్ట్రియల్ పార్క్‌లలో పెట్టుబడులపై చర్చిస్తారు. 8 గంటలకు మండాయ్ వైల్డ్‌లైఫ్ గ్రూప్ సీఈవో మైక్ బార్క్‌లేతో భేటీ కానున్నారు. ఎకో-టూరిజం, బయోడైవర్సిటీ పార్కుల అభివృద్ధి, వైల్డ్‌లైఫ్ ఎడ్యుకేషన్ మోడల్స్‌పై చర్చిస్తారు. 8:30 గంటలకు ఎస్ఎంబీసీ బ్యాంక్-ఇండియా డివిజన్, మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు గల అవకాశాలు, లిక్విడిటీ మోడల్స్‌పై చర్చిస్తారు.
9 గంటలకు టెమసెక్ కంపెనీ జాయింట్ హెడ్-పోర్ట్‌ఫోలియో డెవలప్‌మెంట్ దినేశ్ ఖన్నాతో భేటీ కానున్నారు. పబ్లిక్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, ఎడ్యుకేషన్-హెల్త్ ఫండింగ్‌పై సహకారాన్ని కోరనున్నారు. 10 గంటలకు సింగపూర్ విదేశాంగ మంత్రి డాక్టర్ వివియన్ బాలకృష్ణన్‌తో ముఖ్యమంత్రి సమావేశం అవుతారు. భారత్-సింగపూర్ సంబంధాలు, తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం అంశాలు చర్చకు రానున్నాయి. ఉదయం 11 గంటలకు నేషనల్ సెక్యూరిటీ, హెూం అఫైర్స్ మంత్రి కే. షణ్ముగంతో విందు సమావేశం జరగనుంది. సెక్యూరిటీ కెపాసిటీ బిల్డింగ్, పోలీస్ ట్రైనింగ్, ఇంటర్నేషనల్ కోఆపరేషన్ అంశాలు చర్చకు వస్తాయి. మధ్యాహ్నం 1:30 గంటలకు సెంబ్‌క్రాప్ సీఓఓ చార్లెస్ కోతో ముఖ్యమంత్రి సమావేశం అవుతారు. రెన్యువబుల్ ఎనర్జీ, వాటర్ ట్రీట్‌మెంట్ ప్రాజెక్టులపై సహకారానికి సంబంధించి పలు ప్రతిపాదనలు ముఖ్యమంత్రి చార్లెస్‌కో ముందుంచుతారు.

# ఏపీ అభివృద్ధికి

# సింగపూర్ గ్లోబల్ భాగస్వామ్యం

- దేశాధ్యక్షుడు షణ్ముగరత్నంతో సీఎం చంద్రబాబు సమావేశం
- మాజీ ప్రధాని లీ సైన్‌తోనూ సీఎం భేటీ
- అంతర్జాతీయ నేతలతో కలిసి సాగే ఏపీ అభివృద్ధి
- నాలెడ్జి ఎకానమీ, సెమికండక్టర్లు, పునరుత్పాదక ఇంధన రంగాల్లో భాగస్వామ్యం
- అమరావతి మోడల్‌పై సింగపూర్ విశేష ఆదరణ
- ఏపీ-సింగపూర్ వ్యాపార సంబంధాలు మరింత బలోపేతం





**సింగపూర్, జూలై 29(ఎల్లో సింగం):**

సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాని, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్ తో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఏపీ సింగపూర్ ప్రభుత్వాలు కలిసి వివిధ రంగాల్లో పనిచేసే అంశంపై చర్చించారు. ఈ పర్యటనతో ఏపీలోని వివిధ రంగాల్లో సింగపూర్ తో కలిసి పనిచేసేలా కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టు అయ్యిందని ఆ దేశ అధ్యక్షుడు షణ్ముగ రత్నంతో ముఖ్యమంత్రి చెప్పారు. నాలెడ్జి ఎకానమీ, మౌలిక సదుపాయాల కల్పన , సెమికండక్టర్లు, అమరావతి అభివృద్ధి , అర్బన్ ప్లానింగ్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యంతో ముందుకు వెళ్లే అంశాలపై ఇరువురు నేతలతో ముఖ్యమంత్రి చర్చించారు.

ఇక సింగపూర్ మాజీ ప్రధాని, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్ తో సమావేశమైన సీఎం చంద్రబాబు.. భారత్ –సింగపూర్ ల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అయ్యేందుకు తమ పర్యటన ఉపకరిస్తుందని అన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా విశాఖ

- కెప్పెల్‌తో అమరావతి భాగస్వామ్యం
- ఐటీ, వాణిజ్యం, గృహ నిర్మాణం విస్తరణ
- జీఐసీతో దీర్ఘకాలిక పెట్టుబడుల ప్రణాళికలు
- విల్మర్: ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో కొత్త అవకాశాలు
- రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం
- విశాఖను పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేయడంలో కృషి



**సింగపూర్, జూలై 29 (ఎల్లో సింగం):**

నగరాభివృద్ధి, వాణిజ్య సదుపాయాలు, మౌలిక వసతుల రంగాల్లో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సింగపూర్‌కు చెందిన కెప్పెల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లిమ్ యాంగ్ వియ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. సింగపూర్ లో మూడో రోజు పర్యటనలో భాగంగా సీఎం వివిధ పారిశ్రామిక దిగ్గజ కంపెనీలతో బేటీ అయ్యారు. అమరావతి నగర అభివృద్ధిలో కెప్పెల్ భాగస్వామ్యంపై ప్రధానంగా ఇరువురి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రాభివృద్ధి కోసం విశాఖను గ్రోత్ ఇంజిన్‌గా మార్చే లక్ష్యంతో ఐటీ, వాణిజ్యం, గృహ నిర్మాణ రంగాల్లో ప్రాజెక్టుల అభివృద్ధికి కెప్పెల్‌ను ఆహ్వానించారు.

***జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం లక్ష్యం***

అమరావతి నగర అభివృద్ధి, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, పరిశ్రమల రంగం అభివృద్ధి, మౌలిక సదుపాయాల రంగాలలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్ట్ మెంట్ కార్పోరేషన్ (జీఐసీ) సంస్థ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ బ్రాన్ యోతోనూ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం, స్థిరమైన పెట్టుబడులపై ప్రణాళికల రూపకల్పనపై చర్చించారు. వైద్య, విద్య, పట్టణ ప్రణాళిక, పౌర సదుపాయాలు వంటి రంగాల్లో జీఐసీ పెట్టుబడులు పెట్టేలా అనువైన వాతావరణం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆయా రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ఆపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం స్పష్టం చేశారు.

***ఫుడ్ ప్రాసెసింగ్‌పై విల్మర్ ఆసక్తి :***

విల్మార్ ఇంటర్నేషనల్ సంస్థ గ్రూప్ హెడ్ రాహుల్ కలేతో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు... సమావేశంలో ఫుడ్ ప్రాసెసింగ్, ఎడిబుల్ ఆయిల్స్, అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. రైతులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్‌లో సహకరించాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించగా విల్మర్ టెక్నాలజీ అందుకు ఆసక్తి వ్యక్తం చేసింది.


## డేటా డెస్టినేషన్‌గా ఏపీ: సీఎం



- త్వరలో విశాఖలో గూగుల్ డేటా సెంటర్
- 41 అంతర్జాతీయ కంపెనీలతో సీఎం చర్చలు
- 2026లో క్వాంటం వ్యాలీ ఏ అమరావతి
- ఏపీ పెట్టుబడులకు ఉత్తమ గమ్యం
- టీసీఎస్, కాగ్నిజెంట్, ఇతర దిగ్గజాల దృష్టి ఏపీపైనే
- సింగపూర్‌లో పారిశ్రామికవేత్తల రౌండ్ టేబుల్‌లో సీఎం చంద్రబాబు

**సింగపూర్, జూలై 29(ఎల్లో సింగం):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖలో దీనికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. సింగపూర్ లో మూడోరోజు పర్యటిస్తున్న సీఎం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు సింగపూర్‌లోని ప్రముఖ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం 41 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు హాజరై తమ అభిప్రాయాలను తెలియచేశారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు తెలియచేశారు. అలాగే టీసీఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. అలాగే దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని.. 2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీ ఎకో సిస్టంలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలను సింగపూర్ కంపెనీలు పొందటంతో పాటు పరిశోధనలకూ ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలంగా 20కి పైగా పాలసీలను అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. పారిశ్రామిక అనుకూల విధానాలతో పాటు పెట్టుబడులకు ఉన్న అవకాశాలను రౌండ్ టేబుల్ వేదికగా ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణ, ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.



# విశాఖపట్నంలో గ్రీన్ ఎనర్జీ డేటా సెంటర్

- ఏపీ కొత్త ఐటీ హబ్ వైపు అడుగు
- గ్లోబల్ పెట్టుబడిదారులతో రాష్ట్ర భాగస్వామ్యం
- పర్యావరణ అనుకూల డేటా సెంటర్ అభివృద్ధి
- ఆధునిక మౌలిక సదుపాయాల ఏర్పాటు
- భారత్‌లో ఎస్‌టి టెలీమీడియా కార్యకలాపాల విస్తారం: మంత్రి లోకేష్
- 550 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్లు
- ఎస్‌టీ టెలీ మీడియా ఇన్వెస్టిమెంట్స్ హెడ్ రీతూ మెహ్లావత్‌తో మంత్రి లోకేష్

**సింగపూర్, జూలై 29(ఎల్లో సింగం):**

విశాఖపట్నంలో గ్రీన్ ఎనర్జీ డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని ఎస్‌టి టెలీమీడియా ఇన్వెస్ట్‌మెంట్స్ (ఇండియా) హెడ్ రీతూ మెహ్లావత్‌ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. (సింగపూర్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎస్‌టి టెలీమీడియా వ్యూహాత్మక పెట్టుబడి సంస్థ. కమ్యూనికేషన్స్, మీడియా, డేటా సెంటర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీలలో ప్రపంచవ్యాప్త పోర్ట్ ఫోలియోను కలిగి ఉంది.) రీతూ మెహ్లావత్‌తో సింగపూర్ లో భేటీ అయిన సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... భారత్‌లో కార్యకలాపాలను రెట్టింపు చేయాలని భావిస్తున్నందున డేటా సిటీగా ఆవిష్కృతమవుతున్న విశాఖపట్నంలో ఎస్‌టి టెలిమీడియా గ్రీన్ ఎనర్జీ డేటా సెంటర్ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తరప్రదేశ్ తరహాలో అత్యాధునిక డేటా సెంటర్లు, కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన, ఆప్టిమైజేషన్ ద్వారా బలమైన పర్యావరణ వ్యవస్థను ఏర్పాటుచేయడానికి ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని మంత్రి లోకేష్ కోరారు.

దీనిపై రీతూ మెహ్లావత్ స్పందిస్తూ.. భారత్‌లో తాము ప్రస్తుతం 10 ప్రధాన నగరాల్లో 311 మెగావాట్ల క్రిటికల్ ఐటీ లోడ్‌తో 30 డేటా సెంటర్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత్‌లో తమ డేటా సెంటర్ల సామర్థ్యాన్ని 550 మెగావాట్లకు పెంచాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను సంస్థ ఉన్నతస్థాయి బృందం దృష్టికి తీసుకెళ్లి, నిర్ణయం తీసుకుంటామని రీతూ మెహ్లావత్ తెలిపారు.



## సాంకేతికత అభివృద్ధికి

# ఏపీ గమ్యస్థానం

- విస్తృత ఆసియా మార్కెట్ కోసం ఆంధ్రప్రదేశ్
- ఐటి, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్ శక్తివంతం
- ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ వాతావరణం
- ప్రముఖ సంస్థల పెట్టుబడులు
- ఎలక్ట్రానిక్స్ రంగంలో వేగవంతమైన అభివృద్ధి
- నూతన ఆవిష్కరణలకు మద్దతు
- బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్




**సింగపూర్, జూలై 29(ఎల్లో సింగం):**

భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించడం ద్వారా విస్తృత ఆసియా మార్కెట్‌ను యాక్సెస్ చేయాలని చూస్తున్న వ్యాపార సంస్థలకు ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మకమైన గమ్యస్థానంగా ఉందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. "ఐటీ, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్ అండ్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్స్, ఏఐ, ఫిన్‌టెక్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్తులో శక్తివంతం చేయడం" అనే అంశంపై సింగపూర్ షాంగ్రీలా హెూటల్ లో ఏర్పాటుచేసిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఒక దార్శనిక రాష్ట్రం.. భవిష్యత్తు పట్ల స్పష్టమైన దార్శనికత కలిగి ఆర్థిక వృద్ధిని ముందుకు నడిపించడానికి, పౌరసేవలను మెరుగుపరచడానికి సాంకేతికత శక్తిని ఉపయోగించుకోవడంలో తాము నిబద్ధతతో పనిచేస్తున్నామన్నారు. పరస్పరం అనుసంధానమైన నేటి ప్రపంచంలో సాంకేతికత కేవలం ఒక టూల్ మాత్రమే కాదు, విజయానికి ఒక ప్రాథమిక అవసరం అని మేము గుర్తించాం. ఈ రోజు భారత్ ఆధునిక సాంకేతిక విప్లవంలో పాలుపంచుకోవడమే గాక దానికి నాయకత్వం వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్ భారతదేశ తూర్పు తీరంలో వ్యూహాత్మక స్థానంగా ఉంది. ప్రధాన నగరాలు, అంతర్జాతీయ మార్కెట్లకు అద్భుతమైన కనెక్టివిటీని కలిగి ఉంది. ఏపీలో 974 కి.మీల సువిశాల తీరప్రాంతం, ఓడరేవులు, విమానాశ్రయాలు, హైవేలు, రైల్వేల నెట్‌వర్క్‌తో అనుసంధానమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ఐటి, ఇంజనీరింగ్, తయారీరంగంలో ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులను కలిగి ఉంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌కు అనుగుణంగా గ్రాడ్యుయేట్లను తయారుచేసే బలమైన విద్యా పర్యావరణ వ్యవస్థ, విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలు, వృత్తి శిక్షణా సంస్థలు మావద్ద ఉన్నాయి. మారుతున్న పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా యువతలో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమదారులను భాగస్వాములను చేస్తున్నాం. పెట్టుబడులను ఆకర్షించేందుకు అధునాతన ఆవిష్కరణలు, స్థిరమైన ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించే వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. పారదర్శకత, జవాబుదారీతనం, వ్యాపార సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సులభతరమైన విధానాల కోసం మేం నిరంతరం కృషిచేస్తున్నాం. ఏపీలో వ్యాపారాభివృద్ధికి అవసరమైన మరిన్ని వెసులుబాట్లు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

చురుకైన ప్రభుత్వ విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, భవిష్యత్‌పై స్పష్టమైన దృక్పథంతో పాటు పలు ప్రత్యేకతలతో దూసుకుపోతున్న ప్రగతిశీల రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఏపీ ఆర్థికాభివృద్ధిలో ఐటి, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఇన్నొవేషన్ ఎకో సిస్టమ్స్, ఏఐ, ఫిన్‌టెక్ రంగాలు కీలకంగా మారుతున్నాయి. ఈ రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మకమైన ప్రాంతం. ఐటి రంగంలో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఐటి సేవలు, బిజినెస్ ప్రాసెస్ అవుట్ సోర్సింగ్‌లలో పెట్టుబడులను ఆకర్షించి ఏపీని ఐటి హబ్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ క్రమంలో మా ప్రయత్నాలు విజయవంతమై టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్ వంటి ప్రఖ్యాత సంస్థలు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నాయని మంత్రి లోకేష్ తెలిపారు.

ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థిక వృద్ధితోపాటు యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు మేం కృషి చేస్తున్నాం. భారతదేశంలో ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. రాబోయే నాలుగేళ్లలో ఎలక్ట్రానిక్స్ రంగంలో 150 బిలియన్ డాలర్ల పెట్టుబడులు లక్ష్యంగా ఎలక్ట్రానిక్స్ పాలసీ 4.0ను ఇటీవల ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. గత ఏడాది కాలంగా ఈ రంగంలో మేం గణనీయమైన పెట్టుబడులను ఆకర్షించాం. ఏపీలో నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్‌తోపాటు ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉంది. విడిభాగాల తయారీ నుండి అసెంబ్లింగ్, టెస్టింగ్ వరకు ఎలక్ట్రానిక్స్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడంపై మేం దృష్టిసారించాం. ఈ రంగంలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఇన్నొవేషన్స్‌ను ప్రోత్సహిస్తున్నాం. స్థానిక కంపెనీలు గ్లోబల్ ఎలక్ట్రానిక్స్ వాల్యూ చైన్‌లో పాల్గొనేలా అవకాశాలు సృష్టిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

సెమీ కండక్టర్ల ప్రాధాన్యతను గుర్తించి ఆ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు నవీన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని తయారుచేయడానికి చర్యలు చేపడుతున్నాం. ఇన్నొవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సంస్కృతిని పెంపొందిస్తూ స్టార్టప్‌లకు మద్దతు ఇస్తున్నాం. ప్రభుత్వ పాలనలో పౌరసేవలను మెరుగుపర్చడంతోపాటు పాటు పరిశ్రమల సామర్థ్యాన్ని మెరుగుపర్చడానికి, కొత్త ఉత్పత్తులు, సేవల కోసం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగస్తున్నాం. ఫైనాన్షియల్ సెక్టార్‌లో ఫిన్‌టెక్ కంపెనీలు అభివృద్ధి సాధించడానికి అవసరమైన అవకాశాలు కల్పిస్తున్నాం. నాలెడ్జి బేస్డ్ ఎకానమీని సాధించేందుకు గ్లోబల్ కంపెనీలతో కలసి పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సింగపూర్ హై కమిషనర్ శిల్పక్ అంబులే, ఏపీ ఐటిశాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఎస్‌టి టెలీమీడియా ఇన్వెస్టిమెంట్స్ హెడ్ రీతూ మెహ్లావత్, క్యాంటీర్ సిస్టమ్స్ ప్రెసిడెంట్, సీఈఓ ప్రభాకర్ పి.సెల్వం, అరియోన్ ప్రో సొల్యూషన్స్ సీఈఓ బాలకృష్ణ పంగం దినేష్, జిటిఎఫ్ఎన్ సీఈఓ సొప్నేందు మెహంతీ, వాటర్ లీప్ ఫౌండర్ సునిల్ విక్రమనాయకే, ఆంకోషాట్ సీఈఓ హ్యురేన్ శివరాజ్, ఫాథమ్ ఎక్స్ సీఈఓ స్టీఫెన్ లిమ్, ఎస్ఎస్ జి చైర్మన్ సౌరవ్ భట్టాచార్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో క్రియేటివ్ విప్లవం

- క్రియేటర్ అకాడమీకి సుదీర్ఘ భాగస్వామ్యం: మంత్రి లోకేష్
- క్రియేటివ్ ఎకోసిస్టమ్ కోసం కొత్త అధ్యాయం
- టెజారాక్ట్, యూట్యూబ్ అకాడమీలతో భాగస్వామ్యం
- సృజనాత్మక కంటెంట్ అభివృద్ధికి మద్దతు
- గూగుల్ సాంకేతిక సహకారం: నైపుణ్యాలు, శిక్షణ, వనరులు
- ఆర్థికాభివృద్ధికి క్రియేటివ్ ఇన్నోవేషన్ ప్రోత్సాహం

**సింగపూర్, జూలై 29(ఎల్లో సింగం):**

ఏపీలో సృజనాత్మక ఆర్థిక వృద్ధి కోసం క్రియేటర్ అకాడమీని స్థాపించడానికి రెండు ప్రధాన సంస్థలతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్ షాంగ్రీలా హెూటల్‌లో జరిగిన కార్యక్రమంలో టెజారాక్ట్, US Inc. ప్రెసిడెంట్ తేజ ధర్మ, వైస్ ప్రెసిడెంట్-APAC గౌతమ్ ఆనంద్, ఏపీ ప్రభుత్వ ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఎంఓయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సృజనాత్మక కంటెంట్ తయారీ కోసం ఏపీ ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తుంది. పాఠ్యాంశాలు, శిక్షణా కార్యక్రమాలకు అవసరమైన వనరులు, సాంకేతికత, నైపుణ్యాలను గూగుల్ సంస్థ అందించనుండగా.. ఫిజికల్ సెటప్, నిర్వహణ, రోజువారీ కార్యకలాపాలను టెజారాక్ట్ సంస్థ పర్యవేక్షిస్తుంది. డిజిటల్ కంటెంట్ పరిశ్రమలో విజయం సాధించేందుకు ఔత్సాహిక సృష్టికర్తలను సన్నద్ధం చేయడం, వారికి అవసరమైన స్కిల్స్, నాలెడ్జి, వనరులు సమకూర్చడం ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించడమే ఒప్పందం ప్రధాన లక్ష్యమని మంత్రి లోకేష్ అన్నారు.

# ఏపీలో కోల్డ్ చైన్ విప్లవానికి దారితీసే భాగస్వామ్యం!

- క్యారియర్ సంస్థతో కోల్డ్ చైన్ లాజిస్టిక్ హబ్ ప్రతిపాదన
- గ్రీన్ బిల్డింగ్స్, ఎనర్జీ ఎఫిషియెన్సీ పై ఫోకస్
- స్మార్ట్ సిటీల్లో హెచ్‌విఏసీ టెక్నాలజీ అమలుపై చర్చ
- విశాఖలో డేటా సెంటర్ల కోసం ప్రోత్సాహకాలు వివరించిన ఏపీ
- జీరో కార్బన్ లక్ష్యానికి తోడ్పాటునిస్తున్న శాశ్వత శ్రేణి ప్రాజెక్టులు
- క్యారియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరుణ్ భాటియాతో మంత్రి లోకేష్

**సింగపూర్, జూలై 29(ఎల్లో సింగం):**

కోల్డ్ చైన్ లాజిస్టిక్ హబ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని క్యారియర్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరుణ్ భాటియాను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. సింగపూర్‌లోని షాంగ్రీలా హెూటల్‌లో అరుణ్ భాటియాతో భేటీ అయిన మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఏపీలోని అమరావతి, విశాఖపట్నం వంటి స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల్లో క్యారియర్ ఎవాజ (హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండీషనింగ్) వ్యవస్థలను అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని కోరారు. దీనిద్వారా 25శాతం విద్యుత్ వినియోగం తగ్గి పరసర్పరం ప్రయోజనకరంగా ఉంటుంది. 2050కి జీరో ఉద్గారాల లక్ష్యాన్ని సాధించడంలో ఇది మాకు ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికేషన్‌తో రాబోయే వాణిజ్య, నివాస ప్రాజెక్టులలో లో-జిడబ్ల్యుపి (Global Warming Potential) రిఫ్రిజిరెంట్స్, ఎనర్జీ ఎఫిషియంట్ సిస్టమ్స్ ఏర్పాటులో సహకారం అందించండి. ఏపీలోని టైర్-2, టైర్-3 నగరాల్లో వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలు, ఆహార నిల్వలకోసం స్థిరమైన కోల్డ్‌చైన్ లాజిస్టిక్ హబ్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయండి. విశాఖపట్నం వంటి అభివృద్ధి చెందుతున్న టెక్ హబ్‌లలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ల స్థాపనలో ఏపీ ప్రభుత్వం అమలుచేస్తున్న విధానాలు, ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాలను ఉపయోగించుకోవాలని మంత్రి లోకేష్ కోరారు.

దీనిపై క్యారియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ భాటియా స్పందిస్తూ... క్యారియర్ సంస్థ భారత్‌లో టాప్ -3 ఎవాజ ప్లేయర్లలో ఒకటిగా ఉందన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ సహచర బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# వైజాగ్ - గూగుల్ టెక్ పవర్‌హౌస్ వైపు!

- డేటా సిటీకి గూగుల్ డ్రైవ్
- చిప్ డిజైనింగ్ కేంద్రం ప్రతిపాదన
- ఏఐ స్కిల్స్ కోసం భాగస్వామ్యం
- సర్వర్ మేనేజ్‌మెంట్‌కు ఏపీ హబ్
- వేగవంతమైన కనెక్టివిటీకి లాజిస్టిక్ బలం
- గూగుల్ క్లౌడ్ డైరక్టర్ డ్రూ బ్రైన్స్‌కు మంత్రి లోకేష్ వినతి




**సింగపూర్, జూలై 29(ఎల్లో సింగం):** వైజాగ్‌లోని ప్రతిపాదిత డేటా సెంటర్ క్యాంపస్‌లో చిప్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని గూగుల్ క్లౌడ్ డైరక్టర్ డ్రూ బ్రైన్స్‌ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. సింగపూర్‌లో డ్రూ బ్రైన్స్‌తో భేటీ అయిన సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో డేటా సిటీని ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ గత ఏడాది డిసెంబర్ 11న ఏపీ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుందన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని యువతలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని ప్రోత్సహించడానికి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి గూగుల్ మరో ఎంఓయూ చేసుకుంది. విశాఖలో డేటా సిటీకి అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ పూర్తిచేశాం. సాధ్యమైనంత త్వరగా గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి. గూగుల్ తన సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్నందున వైజాగ్‌లోని ప్రతిపాదిత డేటా సెంటర్ క్యాంపస్‌లో చిప్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. గూగుల్ క్లౌడ్ ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సర్వర్ వినియోగదారుల్లో ప్రధానమైంది. చైనా/తైవాన్‌కు దూరంగా ఏపీలో తయారీని ప్రారంభించడానికి, ఏపీ ద్వారా సర్వర్ సప్లయ్ చైన్‌కు కనెక్ట్ చేసే అంశాన్ని పరిశీలించండి. గూగుల్ క్లౌడ్ లేదా సర్వర్ సరఫరాదారు దాని మరమ్మత్తు, నిర్వహణ సేవలకు గ్లోబల్ హబ్‌గా ఏపీని ఉపయోగించుకోవచ్చు. బలమైన ఎయిర్ కనెక్టివిటీ, పోర్టు కనెక్టివిటీ ఉన్నందున అటువంటి కార్యకలాపాలకు ఏపీ అనుకూలంగా ఉంటుందని మంత్రి లోకేష్ చెప్పారు. దీనిపై గూగుల్ క్లైడ్ డైరక్టర్ డ్రూ బ్రైన్స్ స్పందిస్తూ... ఇప్పటికే ఎంఓయులు చేసుకున్న ప్రాజెక్టులతోపాటు ఏపీ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.







## ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# జీవితాన్ని మార్చే మార్గం.. యువతకు 'ప్రజానాడి' సందేశం

### - మత్తు పదార్థాల ముప్పు గురించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన

**మంగళగిరి, జూలై 29(ఎల్లో సింగం):** యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో "ప్రజానాడి" రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై పెనుమాక జడ్పీ హై స్కూల్, శ్రీకళవెంకటరెడ్డి జడ్పీ హై స్కూల్ తాడేపల్లిలో సోమవారం విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పటుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమంలో 'ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిక్సూచి' అని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు. అంతేకాకుండా, మానవ సంబంధాల పట్ల అవగాహన పెంపొందించడమూ ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా నిలిచింది. "ప్రజానాడి" మంచి మానవ సంబంధాలు జీవితాన్ని సంతోషకరంగా, విజయవంతంగా తీర్చిదిద్దడంలో ఎంత కీలకమో వివరించారు. యువతలో బలమైన సంబంధాలు, అవగాహన కలిగితేనే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు కళ బృందం, నవులూరు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









# వచ్చే ఏడాది మార్చిలోగా రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పూర్తి

## మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**పలాస, జూలై 29:**
పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ని వచ్చే ఏడాది మార్చి నెలలోగా పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైల్వే ఫ్లైఓవర్ వంతెన పునః పనులకు శాసనసభ్యులు గౌతు శిరీష, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి మంగళవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల అనుగుణంగా ప్రజా సహకారంతో శాశ్వతంగా నిలిచేలా అభివృద్ధి పనులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం లో రైల్వే బ్రిడ్జి నిర్మాణ గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడం వలన పనులు నిలిచిపోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషితో రైల్వే బ్రిడ్జి పనులను ప్రారంభించగలిగామన్నారు. రైల్వే శాఖ మంత్రి నీ స్థానిక ఎమ్మెల్యే, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కలిసి కృషి ఫలితంగా బ్రిడ్జి నిర్మాణానికి మంచి రోజులు వచ్చాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న సుమారు 6 కోట్ల బిల్లులను గుత్తేదారులకు చెల్లించినట్లు వెల్లడించారు. రైల్వే వంతెన పనులను ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిరంతర పర్యవేక్షణతో పనులు వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను జిల్లాకు తీసుకువచ్చి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ను ప్రారంభించేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు. రైల్వే వంతెన నిర్మాణం వల్ల భూములు కోల్పోయిన పేదలకు ఇల్లు స్థలాలు మంజూరు చేస్తామని, రైల్వే శాఖ నుండి నష్టపరిహారాన్ని కూడా పంపిణీ చేస్తామన్నారు. బ్రిడ్జ్ నిర్మాణం వల్ల ఏ ఒక్కరూ నష్టపోకూడదు అన్నదే ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.

**ప్రజల సహకారంతోనే ఎయిర్ పోర్టు నిర్మాణం**

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేలా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని మంత్రి పేర్కొన్నారు. శ్రీకాకుళం , కుప్పం జిల్లాలో ఎయిర్పోర్టు నిర్మాణాలకు ప్రభుత్వం ప్రతిపాదించిందని, ఇందుకోసం టిడ్కో నుండి నిధులు మంజూరు చేసి సర్వే నిర్వహించి భూసేకరణ చేపట్టినట్లు తెలిపారు. భూ సర్వే వలన రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అభివృద్ధికి సహకరించాలని కోరారు. భూసేకరణ చేపట్టినట్లు తెలిపారు. భూ సర్వే వలన రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అభివృద్ధికి సహకరించాలని కోరారు. అమరావతి ల్యాండ్ పోలింగ్ విధానం పాటించి ఇక్కడ రైతులకు న్యాయం జరిగేటట్లు, అదేవిధంగా విమానాశ్రయము నిర్మించి అభివృద్ధి చెందే విధంగా ఆలోచిస్తున్నట్లు తెలిపారు. త్వరలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ , రెవెన్యూ యంత్రాంగంతో ఎయిర్పోర్టు నిర్మాణం వలన భూములు కోల్పోయే రైతులతో సమావేశం ఏర్పాటు చేసి అనుమానాలను నివృత్తి చేయనున్నట్లు తెలిపారు. ఎయిర్ పోర్టు నిర్మించనున్న ప్రాంత రైతులకు ప్రభుత్వం నుంచి మెరుగైన ప్యాకేజీ అందేలా కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ రెవిన్యూ పరంగా భూ సమస్యలు పరిష్కరించి ఉపాధి కోల్పోయిన వారికి రైల్వే శాఖ నుండి నష్టపరిహారం అందించనున్నామన్నారు. ప్రతి మంగళవారం రైల్వే బ్రిడ్జ్ నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉంటే పర్యవేక్షించి పరిష్కరిస్తానన్నారు. కేంద్రపరంగా సహాయం అవసరమైతే కేంద్ర విమాన యాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు రైల్వే వంతెన నిర్మాణానికి అవసరమైన మెటీరియల్, శాంతి భద్రతల సమస్యలు లేకుండా పనులు వేగవంతానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే గౌటు శిరీషా మాట్లాడుతూ ఎన్నికల మీ మేరకు తొలి సంవత్సరంలోనే 80 శాతం వరకు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనులు చేయడంతో పాటు గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లింపులు జరిగేలా ప్రత్యేక చొరవ చూపిస్తున్నట్లు తెలిపారు. ఆఫ్ షోర్ ప్రాజెక్టు, రైల్వే ఓవర్ బ్రిడ్జ్ లకు పూర్తి స్థయిలో నిధులు రప్పించిన కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో భూములు కోల్పోయిన 9 మంది భూ యజమానులకు 22 లక్షల 19 వేల చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. అంతకుముందు వజ్రపు కొత్తూరు మండలం పూడిక లంకలో అంచనా వ్యయం రూ. 4కోట్లతో నిర్మించనున్న వంతెన పునః నిర్మాణ పనులకు స్థానిక శాసనసభ్యులు గౌత శిరీష, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, శాసనసభ్యులు గౌతు శిరీష, విశాఖపట్నం గతి శక్తి ఈస్ట్ కోస్ట్ రైల్వే ఉప ప్రధాన ఇంజనీర్ పంకజ్ చౌహాన్, వాల్టేర్ ఏ ఎక్స్ ఈ ఎన్/కన్స్ట్రక్షన్/ ఆర్ ఎస్ పి డి.ప్రకాష్ రావు, ఆర్డిఓ జి. వెంకటేష్, తాసిల్దార్ టీ. కళ్యాణ చక్రవర్తి, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ బాలికలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సైకిళ్లు పంపిణీ




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి**
పార్వతీపురం నియోజకవర్గం పరిధిలోని సీతానగరం మండలం మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనాధ బాలికలకు కేబిఎంబిఎఫ్సి సంస్థ సమకూర్చిన సైకిళ్లను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ మరిపివలస ఉన్నత పాఠశాలలో విద్యాబోధన బేసుగ్గా సాగుతోందని అన్నారు, ఉపాధ్యాయులు జీతాలు కోసం కాకుండా ఏదైనా సాధించాలనే తపనతో పని చేస్తున్నారని వెల్లడించారు. విద్యార్థి దశ చాలా కీలకమైనదని ఇప్పుడు కష్టపడితే భవిష్యత్తులో సుఖ పడతారని విద్యార్థులకు ఉద్బోధించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి విద్యాభ్యాసం గురించి, పాఠశాలలో వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే బడి ఈడు గల పిల్లలను బడిలో చేర్పించిన పలువురు తల్లిదండ్రులను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సన్మానించారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించి విద్యారంగానికి వారు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రశంసించారు. నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల్లో సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచించారు. బడి ఈడు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. కాగా మరిపివలస హైస్కూల్ లో విద్యుత్ తీగలు క్రిందకి వేలాడుతూ ప్రమాదకరంగా ఉండటాన్ని పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ మేరకు వినతిపత్రం అందజేసి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర వెంటనే విద్యుత్ వైర్లు తొలగింపు చర్యలు చేపడతానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం,ఎంఈఓలు ఉపాధ్యాయులు సిబ్బంది, టీడీపీ నాయకులు కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు...

## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన ఎమ్మెల్యే



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....**
పార్వతీపురం మండలం బాలగుడబ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మువ్వల భాస్కరరావును పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మంగళవారం పరామర్శించారు. ఇటీవల ప్రమాదంలో కాలికి గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలగుడబ గ్రామంలో మువ్వల భాస్కరరావు ఇంటికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. ప్రమాదం,ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## యువతను మోసం చేసిన వ్యక్తి జగన్మోహనరెడ్డి

### వేకనూరులో సుపరిపాలనలో తొలి అడుగు



**అవనిగడ్డ:జులై 29::ఎల్లోసింగం న్యూస్**
చిట్టిబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లిన నాయకులకు అపూర్వ స్వాగతంప్రతి ఏటా జాబ్ కాలెండర్, మెగా డీఎస్సీ పేరుతో యువత ను మోసం చేసిన వ్యక్తి జగన్మోహనరెడ్డి అని టీడీపీఅవనిగడ్డ మండ ల అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. మంగళవారం అవని గడ్డమండలం వేకనూరు గ్రామంలో మండల టీడీపీఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది చిట్టిబాబు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించే కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలు అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి అందిస్తోందన్నారు. ఆగస్టు 15 నుంచి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకం అమలులోకి వస్తోందన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ సమర్థవంతంగా అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కేవలం 24 గంటల్లోనే ధాన్యం సొమ్ము బ్యాంకు ఖాతాలకు జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. వైసీపీ పాలనలో రైతులను ధాన్యం కొనుగోలు విషయంలో ఆఫ్ లైన్, ఆన్లైన్ పేరుతో వేధించి, విసిగించి, నానా బాధలు పెట్టి, రైస్ మిల్లుల వద్ద కాపలా కాయించి, ట్రక్కుల్లో నుంచి ధాన్యం దించుకోకుండా, నెలలు తరబడి ధాన్యం బిల్లులు చెల్లించకుండా నానా బాధలు పెట్టి రైతాంగాన్ని ముప్ప తిప్పలు పెట్టి నిలువునా ముంచిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది అన్నారు.

# కొత్తగూడెం ఏరియా జికేఓసి నందు వన మహోత్సవము కార్యక్రమం

## -సింగరేణి సంస్థ ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరాం ఐఆర్ఎస్






**భద్రాద్రి కొత్తగూడెం జులై 29( ఎల్లో సింగం ప్రతినిధి :** సింగరేణి వ్యాప్తంగా తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జూలై29న కొత్తగూడెం ఏరియా లోని జికేఓసిలో గల డంప్ యార్డ్ పై వనమహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ ఛైర్మన్ %ఒ% మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరాం (ఐఆర్ఎస్) గారు పాల్గొన్నారు. ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎం. షాలేం రాజు గారు వారికి పుష్పగుచ్చాన్ని ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఛైర్మన్ గారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ మొక్కలు నాటడంలో ముందు వరుసలో ఉంటుందని బొగ్గు ఉత్పత్తిలో భాగంగా సింగరేణి సంస్థ తప్పక మొక్కలు/చెట్లను నాటాలని అలాగే చుట్టుపక్కల ప్రభావిత ప్రాంతాల వారికి కూడా మొక్కలను నాటి వాటిని పరిరక్షించేలా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వారు ఇప్పటివరకు 19,775 మొక్కలను నాటడం జరిగిందని ఈరోజు ఈ కార్యక్రమంలో 225 మొక్కలను నాటి 20,000 మొక్కలు నాటుతానని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి మొక్కను నాటడం బాధ్యతగా స్వీకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వలన వాతావరణ సమతుల్యమై ప్రకృతి విపత్తులు సంభవించకుండా ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం గారు మాట్లాడుతూ వనమహోత్సవములో భాగంగా కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన 85 హెక్టార్లలో 3.5లక్షల మొక్కలు నాటాడానికి ప్రణాళికలు చేస్తున్నామని, అన్నారు. గౌరవ ఛైర్మన్ గారు ఒక్కరే 20 వేల మొక్కలు నాటి మన అందరికీ ఆదర్శంగా ఉన్నారని, ఈరోజు కొత్తగూడెం జీకే ఓసీ డంప్పై 225 మొక్కలు నాటడం ద్వారా ఈ రికార్డు సొంతం అవుతుందని ఆ రికార్డును మన కొత్తగూడెం ఏరియాలో నెలకొల్పడం ఎంతో గర్వించదగిన విషయమని అన్నారు. ఛైర్మన్ గారు చేసిన మొక్కల నాటే బృహత్పర కృషికి గుర్తింపుగా విశ్వగురు వారు వరల్డ్ రికార్డులో చోటు ఇవ్వడం జరిగిందన్నారు. వారుఆరేళ్ల లో సింగరేణిలో 35కు పైగా చిట్టడవులను సృష్టించి,దేశంలో 20 వేల మొక్కలను నాటిన మొదటి సివిల్ సర్వీసెస్ అధికారిగా వారుఆరేళ్ల లో సింగరేణిలో 35కు పైగా చిట్టడవులను సృష్టించి,దేశంలో 20 వేల మొక్కలను నాటిన మొదటి సివిల్ సర్వీసెస్ అధికారిగా రికార్డు నెలకొల్పడం జరిగిందని అన్నారు. ఇందు నిమిత్తం సర్టిఫికేట్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ తో విశ్వ గురు సంస్థ వారు ఛైర్మన్ గారిని సన్మానించారు. అనంతరం జిఎం (సిడిఎన్) ఎస్.డి ఎం. సుభాని గారు గౌరవ ఛైర్మన్ గారు ఆరేళ్లలో సింగరేణి ఏరియాల నందు నాటిన ప్లాంటేషన్ లపై దృశ్యరూపకమున పుస్తకమును రూపొందించి ఆ పుస్తక ఆవిష్కరణ ను ఛైర్మన్ గారిచే చేయించడం జరిగింది. అనంతరం ఈ వన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన వ్యక్తులు మాట్లాడుతూ ముందుగా గౌరవ ఛైర్మన్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే మనమందరం వారిని స్ఫూర్తిగా తీసుకొని, ప్రతి ఒక్కరు మొక్కలను నాటి భావితరాల వారికి సమతుల్యమైన వాతావరణం ఇవ్వడంలో తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ గారితో పాటు డైరెక్టర్ ఈ ఎం డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %ఒ% ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు , డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు (ఐఏఎస్) కొత్తగూడెం ఏరియా జిఎం శ్రీ ఎం షాలెం రాజు, డిస్టిక్ ఫారెస్ట ఆఫీసర్ కృష్ణగౌడ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, జిఎం సిడిఎన్ ఎస్.డి ఎం సుభాని, మర్ది కర్ణాకర్ రెడ్డి, ఇంట్రెప్రెనేర్, లిగ్నేంటింగ్ మైండ్స్ స్మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వాక్ ఫర్ వాటర్, సత్యవోలు రాంబాబు, ఎండి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్, జిఎం ఎన్విరాన్మెంట్ బి సైదులు, ఎస్ ఓ టు జిఎం జి.వి కోటిరెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి ఎం శ్రీ రమేష్, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జె. గట్టయ్య, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, కొత్తగూడం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఎం వి నరసింహారావు, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహాన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ టి.సత్యనారాయణ, ఫారెస్ట్ మేనేజర్ హరినారాయణ, జికేఓసి మేనేజర్ రామచంద్ర మురళి, ఐటి మేనేజర్ శేషశ్రీ, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు జికేఓసి ఓసి అధికారులు, ఇతర నాయకులు , సూపర్వైసర్లు, ఉద్యోగులు, ఎస్ఎన్పిసి సిబ్బంది మరియు డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# నేడే జిఎస్ఎల్వీ ఎఫ్ 16 (నిస్సార్)ఉపగ్రహ ప్రయోగం

**-భారత్ అమెరికా సంయుక్తంగా ప్రయోగిస్తున్న ఉపగ్రహం నిస్సార్**

**-ప్రపంచంలోనే మొదట అదునాతన మైనటువంటి ఉపగ్రహం ప్రయోగం నిస్సార్**

**-12 రోజులకోసారి భూమి మొత్తాన్ని స్కాన్ చేసే ఉపగ్రహం**



**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్** జూలై 30వ బుధవారం సాయంత్రం ఐదు గంటల నలబై నిమిషాలకు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట ఒకటో ప్రయోగ వేదిక నుండి అమెరికా భారత్ సంయుక్తంగా ప్రయోగిస్తున్నటువంటి జిఎస్ఎల్వీ ఎఫ్ 16 ద్వారా నిస్సార్ ఉపగ్రహాన్ని ప్రయోగించ నుండి ఈ ఉపగ్రహమును అమెరికా భారత్ అంతరిక్ష పరిశోధన సంస్థలు సంయుక్తంగా చేపట్టిన నిస్సార్ నాసా ఇస్రో సింథటిక్ అపార్చర్ రాడార్ ఉపగ్రహం ప్రత్యేకత ఇది. ఇది ఒక ట్రక్కు పరిమాణంలో ఉండి 2393 కిలోల బరువున్న నిస్సార్ ఉపగ్రహాన్ని జిఎస్ఎల్ వి ఎఫ్ 16 రాకెట్ ద్వారా నింగిలోకి పంపనన్నారు. ఈ ఉపగ్రహం భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులో సూర్యావర్తనం కక్షలో పరిభ్రమిస్తూ పరిశీలిస్తుంది దీనిలో నాసా కు చెందిన ఎల్ బ్యాండ్ మరియు ఇస్రోకు చెందిన ఎస్ బ్యాండ్ రాడార్లు రెండింటి డేటాను సమ్మిళితం చేసి డ్యూయల్ సీక్వెన్సీ సింథటిక్ అపార్చర్ రాడార్ (సార్) దీంట్లో 12 మీటర్ల వ్యాసార్థం ఉండేటువంటి ప్రత్యేకమైనటువంటి జల్లెడ లాంటి రాడారు యాంటిన ఉంటాయి దీనిలో నాసా కు చెందిన ఎల్ బ్యాండ్ మరియు ఇస్రోకు చెందిన ఎస్ బ్యాండ్ రాడార్లు రెండింటి డేటాను సమ్మిళితం చేసి డ్యూయల్ సీక్వెన్సీ సింథటిక్ అపార్చర్ రాడార్ (సార్) దీంట్లో 12 మీటర్ల వ్యాసార్థం ఉండేటువంటి ప్రత్యేక మైనటువంటి జల్లెడ లాంటి రాడారు యాంటిన ఉంటాయి ఇలాంటిది ప్రపంచంలోనే మొదటిది కావడం విశేషం. భారత్ అమెరికాకు ఈ నిస్సార్ ప్రాజెక్టులో నాసా మరియు ఇస్రోలకు సమానంగా వాటాలు ఉంటాయి ఇందుకు అనుకూలంగా సాటిలైట్ తయారీ డిజైన్ మరియు పరికరాలు గ్రౌండ్ స్టేషన్ కు రాకెట్ ప్రయోగం బాధ్యతలను ఖర్చులను ఇరుదేశాలు విభజించుకు న్నాయిప్రాజెక్టు మొత్తానికి 11200 కోట్ల రూపాయల ను ఖర్చు చేస్తున్నారునిస్సార్ ఉపగ్రహ ప్రయోజనాలు 12 రోజులకు ఒకసారి నిస్సార్ ఉపగ్రహం భూ మొత్తాన్ని స్కాన్ చేస్తుంది భూమి పొరల్లో ఏ మాత్రం సెంటిమీటర్ వ్యత్యాసం వచ్చినా గుర్తిస్తుంది పర్వతాలు మంచు పర్వతాలు విరిగి పడటం అగ్నిపర్వతాలు పేలుళ్లు భూకంపాలు రావడం లాంటి వాటిని క్షణాల్లో గుర్తిస్తుంది సముద్రాల్లో మంచు పర్వతాలు వాటి మందం అవి ఎప్పుడూ కరుగుతాయి వంటి పరిస్థితులు తెలియజేస్తుంది భూమిపై ఉన్నటువంటసముద్రాల్లో మంచు పర్వతాలు వాటి మందం అవి ఎప్పుడూ కరుగుతాయి వంటి పరిస్థితులు తెలియజేస్తుంది భూమిపై ఉన్నటువంటి ° అడవులు ఎంత ఉన్నాయి పంట విస్తీర్ణం ఎంత ఉంది అభివృద్ధి పచ్చదనం పర్యావరణం నీటి వనరులు నేల తేమ ఇలాంటి విషయాలను ఎప్పటికప్పుడు పసికడుతుంది నిస్సార్ ఉపగ్రహము ప్రతిరోజు 4300 గిగా బైట్ల డేటాను భూమికి పంపిస్తుంది. ఇది పంపే సమాచారం ప్రభుత్వ మరియు ప్రైవేటు సమస్యలు ఉపయోగించు కొనే విదంగా తయారు చేయడం జరిగినది.

# మతస్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు, దీనిని హరించే అధికారం ఎవ్వరికీ లేదు




అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పర్యావరణ వేత్త, ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర ముఖ్య సలహాదారులు శ్రీమతి అనిసా పాషా. గత ఆదివారం న శ్రీశైలం చెక్ పోస్ట్ వద్ద జరిగిన ఒక సంఘటన కు సంబంధించి స్పందించాల్సిన అవసరం చాలా ఉంది. మత సామరస్యానికి, సోదర భావనికి మన ఆంధ్ర రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంది, అలాంటి రాష్ట్రం లో తల మీద ఉన్న టోపీ ని తీసి వెళ్ళాలి అని వాదించడం చాలా హేయమైన చర్య. ఇంతవరకు మన రాష్ట్రంలో ఇలాంటివి జరగలేదు. చాలా సందర్భాల్లో హిందువులు దర్గా, మస్జిద్ లోకి సోదరభావం తో వస్తుంటారు అప్పుడు మీ నుదుటి ఉన్న బొట్టు తీసి రమ్మని ఎవ్వరూ చెప్పారు కారణం మన మధ్య ఉన్న స్నేహం భావం అలాంటిది. అంతెందుకు నేనే చాలా సార్లు బురా? వేసుకోని హిందువు స్నేహితుల కొరకు గుడిలోకి వెళ్ళాను. గత ఎన్నికల్లో టీడీపీ తరపున ప్రచారం కు వెళ్ళినప్పుడు మా అసెంబ్లీ అభ్యర్థి తో పాటు గుడిలోకి వెళ్ళాను, మేడం మీరు గుడి లోపలికి రారేమొ అనుకున్నాం అన్నారు. అన్ని మతాలను గౌరవించాలి, అలాగే మన మతాన్ని ప్రేమించాలి,అంతే తప్ప ఇతర మతస్థులు మనోభావాలను దెబ్బ తీసే విధంగా ప్రవర్తించడం చాలా పెద్ద తప్పు, ఇది ఇలాగే కొనసాగితే అన్ని మతాలను గౌరవించాలి, అలాగే మన మతాన్ని ప్రేమించాలి,అంతే తప్ప ఇతర మతస్థులు మనోభావాలను దెబ్బ తీసే విధంగా ప్రవర్తించడం చాలా పెద్ద తప్పు, ఇది ఇలాగే కొనసాగితే రాను రాను ఇలాంటి సంఘటనలు మరింత పెరిగే అవకాశం ఉంది. కాబట్టి వెంటనే మైనార్టీ మంత్రి గారు దీని మీద స్పందించి,ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి గారి ద్రుష్టి కి తీసుకొని వెళ్ళి ఈ చర్య కు పాల్పడినా వారి మీద కఠిన చర్యలు తీసుకోని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. ఎందుకంటే మానవహక్కులలో మతస్వేచ్ఛ కూడా ఒక్కటి. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ చెక్ పోస్ట్ అధికారుల మీద చర్యలు తీసుకోవాలి, లేకపోతే ఈ విషయం పై చేపట్టే ఆందోళనలు వేరే విధంగా ఉంటాయి. అని శ్రీమతి అనిసా పాషా గారు తెలిపారు.

## చల్లపల్లి మండలంలో ముమ్మరంగా సుపరిపాలనకు తొలి అడుగు




**చల్లపల్లి :జులై 29::ఎల్లో సింగం న్యూస్**

కూటమి ప్రభుత్వం ఏడాది పరిపాలన పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పనితీరును తెలుసుకునేందుకు, ప్రభుత్వంచేసిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియచేసేందుకు చేపట్టిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం చల్లపల్లి మండలంలో ముమ్మరంగా జరుగుతోంది. చల్లపల్లి, రామానగరం దళితవాడల్లో ఈరోజు కార్యక్రమం జరిగింది. టీడీపీ నేతలు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పనితీరు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ నేత బొబ్బా గోవర్ధన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రామానగరంలో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం టీడీపీ నేతలతో కలిసి ప్రజలను కలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ను అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు, పేదరికఆంధ్రప్రదేశ్ ను అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు, పేదరిక నిర్మూలనకు, ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషిచేస్తున్నారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీలు పైడిపాముల స్వప్న, మాలెంపాటి శ్రీనివాసరావు, షేక్ నభీ ఘోరి, కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంఛార్జిలు మోర్ల శివ, మల్లంపల్లి శివరామకృష్ణ, జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ, పార్టీ నేతలు రావి చిట్టి, మోర్ల ప్రసాద్, కొడాలి మురళి, గౌరిపర్తి సుబ్బారావు, తాతా ప్రదీప్, షేక్ సిలార్, బి.కనకదుర్గ, మేడికొండ విజయ్, రవిబాబు, ముఖర్జీ, అడుసుమిల్లి నాగమధు, పైడిపాముల రాజేంద్ర, కొక్కిలిగడ్డ నవీన్, షేక్ దిల్షాద్ నజరానా, కోట సత్యనారాయణ, దేవిడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతే దేశానికి వెన్నెముక...

## బాలగుడబలో రైతులతో కలిసి వరి ఉబాలు వేసిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....**

రైతే దేశానికి వెన్నెముక అని,ఆ రైతు లేనిదే పంటలు పండవని, రైతులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. మంగళవారం పార్వతీపురం మండలం బాలగుడబ గ్రామంలో ఖరీఫ్ వరి ఉబాలును ఆయన పరిశీలించారు. రైతులతో, మహిళలతో కలిసి బాలగుడబ గ్రామంలో ఖరీఫ్ వరి ఉబాలును ఆయన పరిశీలించారు. రైతులతో, మహిళలతో కలిసి ఆయన వరి ఉబాలు నాటారు. రైతు అవతారం ఎత్తిన ఎమ్మెల్యేను చూసి నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు కష్టాన్ని గుర్తించే ప్రభుత్వం ఏదైతే ఉందో అదే మన కూటమి ప్రభుత్వం అని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ లో వరి పంట బాగా పండి ప్రతి రైతు సస్యశ్యామలంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు...

## సింగరేణి సి.ఎండి బలరాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఐఎన్టియుసి నాయకులు. వైస్ ప్రెసిడెంట్ రజాక్...




**భద్రాద్రి కొత్తగూడెం జులై 29( ఎల్లో సింగం ప్రతినిధి :**

సింగరేణి చైర్మన్ అండ్ మేనేజ్మెంట్ డైరెక్టర్ పర్యావరణ ప్రేమికులు బలరాం ఐ.ఆర్.ఎస్ పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ఆధ్వర్యంలో జీకే ఓసీలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సి.ఎండి బలరాం కు కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ వారి బృందం ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.రజాక్ మాట్లాడుతూ బలరాం ఐఆర్ఎస్ సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలో క్రియాశీలక పాత్ర పోషించారని తెలియజేశారు. అదేవిధంగా వారు స్వయంగా నిన్నటి వరకు 19775 మొక్కలు నాటడం జరిగిందని ఈరోజు 225 మొక్కలు నాటి సింగరేణిలోనే చరిత్ర సృష్టించి 20,000 మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికుడు అని మాట్లాడారు.అదేవిధంగా కొత్తగూడెం ఏరియాలో నిర్వహించిన వన మహోత్సవంలో భాగంగా గత ఆరేళ్లలో 20 వేలకు పైగా మొక్కలు నాటి సంరక్షిస్తున్న సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్‌కు విశ్వ గురు వరల్డ్ కొత్తగూడెం ఏరియాలో నిర్వహించిన వన మహోత్సవంలో భాగంగా గత ఆరేళ్లలో 20 వేలకు పైగా మొక్కలు నాటి సంరక్షిస్తున్న సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్‌కు విశ్వ గురు వరల్డ్ రికార్డు ప్రదానం చేయడం సింగరేణి సంస్థకు గర్వకారణం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు విప్లవ రెడ్డి , భీముడు , పోశం శ్రీనివాస్ , క్రాంతి కుమార్ , నాగ మోహన్ , కాసర్ల సమ్మయ్య , మల్లారపు కొమురయ్య , గోపు కుమార్ , సత్తార్ , సీతారామరాజు , భరత్ , లక్ష్మణ్ రాజు , దుర్గా సింగ్ , కనకం కుమారస్వామి , పవన్ , రాజేంద్ర ప్రసాద్ , వసంత్ , కనకరాజు , ప్రసాద్ , కనకం కుమారస్వామి , సాగర్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం



**బొబ్బిలి ఎల్లో సింగం ప్రతినిధి**

అభ్యుదయ విద్యా సంస్థలు మరియు అభ్యుదయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.స్థానిక గౌడ వీధి లోగల అభ్యుదయ పాఠశాలలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో జరిగిన ఈ శిబిరంలో కంటి సంబంధిత రోగుల నుంచి స్పందన లభించింది.శంకర్ ఫౌండేషన్ ఆప్తమోలాజిస్ట్ డా.దివ్య 174 మంది కంటి రోగులకు పరీక్షలు జరపగా,47 మందిని కేటరాక్ట్ సర్జరీ కి ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ప్రపంచ మానవ హక్కుల మండలి మహిళా సంఘం జాతీయ అధ్యక్షురాలు,అభ్యుదయ విద్యా సంస్థల మరియు అభ్యుదయ సేవ సంస్థ అధ్యక్షురాలు అయినటువంటి డా. చింత శారద మాట్లాడుతూ పరిసర ప్రాంతాల నుండి వచ్చిన కంటి సమస్యలు కలిగిన రోగులకు అవసరంమేరకు ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు,ఇక్కడ నుంచి బస్ ద్వారా తీసుకొని వెళ్ళి,సర్జరీ అనంతరం తిరిగి తీసుకొని వస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అభ్యుదయ స్కూల్ కరెస్పాండంట్ ఎం.కూర్మినాయుడు (నాని), అభ్యుదయ పాఠశాల సిబ్బంది, సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు సాయి కుమార్,శంకర్ ఫౌండేషన్ విజన్ సెంటర్ డా.సంధ్య,క్యాంప్ సమన్వయకర్త వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు..

## మాజీ సర్పంచ్ రేపల్లె వీరరాఘవయ్య కుటుంబాన్ని పరామర్శించిన విక్కుర్తి



**అవనిగడ్డ :జులై 29::ఎల్లో సింగం న్యూస్**

అవనిగడ్డ మండల పరిధిలోని అశ్వరావు పాలెంగ్రామ పంచా యతీ మాజీ సర్పంచ్ రేపల్లె వీర రాఘవయ్య సతీమణి శేషు కుమారి ఇటీవల మరణిం చారు. విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ అశ్వరావుపాలెం గ్రామంలో వీరరాఘవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం శేషు కుమారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేపల్లె వాసు, రేపల్లె నాగ శ్రీనివాసరావు, రేపల్లె బసవ పున్నయ్య, రేపల్లె మల్లేశ్వరరావు, అంకం ప్రసాద్(సర్పంచ్), న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ ,భూపతి నాంచారయ్య, పులిగడ్డ చంద్ర ,బర్మా బుజ్జి, రేపల్లే ఈశ్వరరావు ,బర్మా శ్రీనివాసరావు, వి. రాజా, యలవర్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జి ఎస్ ఎల్ వి ఎఫ్ -16 ఉపగ్రహం విజయవంతం కోసరం పూజలు



**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం ప్రతినిది.**

మంగళవారం ఇస్రో ఛైర్మన్ డా" వి.నారాయణన్ జి ఎస్ ఎల్ వి ఎఫ్ -16 ఉపగ్రహం ప్రయోగం విజయవంతం కావాలని శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించుట జరిగినది. వారిని సహాయ కమీషనరు మరియు కార్యనిర్వాహణాధికారి శ్రీమతి బి. ప్రసన్నలక్ష్మీ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అనంతరం వేద పండితులచే శ్రీ అమ్మవారికి పూజలు నిర్వహించన తదుపరి వేదపండితులచే ఆశీర్వచనము చేయుట జరిగినది. ఈ కార్యక్రమములో సూళ్ళూరుపేట,ఏ ఏం సి ఛైర్మన్ ఆకుతోట రమేష్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి:- తాడికొండ చిన్నా



ఘంటసాల -శ్రీకాకుళం:-జులై 29::ఎల్లో సింగం న్యూస్

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) తెలిపారు. కృష్ణాజిల్లా ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో 2వ, 4వ బూత్ లలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడికొండ చిన్నా, దాసం రామకృష్ణ మరియు కూటమి నేతలు కరపత్రాలు అందజేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం టీడీపీ నాయకులు చిన్నా మాట్లాడుతూ సూపర్ సిక్స్ కార్యక్రమాల్లో భాగంగా సామాజిక పింఛన్లు పెంపుదల, తల్లికి వందనం కార్యక్రమాలను అమలు చేసినట్లు తెలిపారు. అనంతరం టీడీపీ నాయకులు చిన్నా మాట్లాడుతూ సూపర్ సిక్స్ కార్యక్రమాల్లో భాగంగా సామాజిక పింఛన్లు పెంపుదల, తల్లికి వందనం కార్యక్రమాలను అమలు చేసినట్లు తెలిపారు. ఉచిత గ్యాస్ పంపిణీ చేపట్టామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ఆగస్టు 15న ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, టీడీపీ నాయకులు అట్లూరి అప్పారావు, వార్డు సభ్యులు తోడేటి సుధీర్, మత్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి!

## ఆటో ర్యాలీ ప్రారంభించిన సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం



తిరుపతి జూలై 29/ఎల్లో సింగం

ఆటో యూనియన్ ఏడవ నగర మహాసభ సందర్భంగా రామ తులసి కళ్యాణ మండపం వద్ద నుండి ప్రారంభమైన ఆటో ర్యాలీని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జి. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలపై ఐకమత్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఆటో డ్రైవర్ల అందరికీ వాహన మిత్ర ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించాలన్నారు. ఇల్లు లేని ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆటో ర్యాలీ తిరుమల బైపాస్ రోడ్డు, పాత మున్సిపల్ ఆఫీస్ మీదుగా టీటీడీ పరిపాలన భవనం వద్ద వరకు నిర్వహించడం జరిగింది. అనంతరం వేమన విజ్ఞాన కేంద్రంలో ఆటో యూనియన్ డ్రైవర్ల ప్రతినిధుల సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షుడు టి సుబ్రమణ్యం మాట్లాడుతూ చదువు లేని ఆటో డ్రైవర్లకు అనుభవం ఆధారంగా లైసెన్సులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తిరుమలకు వచ్చే భక్తులు ఆటోలో ఎక్కినప్పుడు గౌరవంగా మెలగాలని, ఎటువంటి తప్పుడు పద్ధతులు లేకుండా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఆటో డ్రైవర్ సమస్యలపై మహాసభలో చర్చించి ఆందోళన కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ట్రాఫిక్ సిఐ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నిరుపేదలైనందువల్ల కొన్ని సందర్భాల్లో మానవతా దృక్పథంతో వ్యవహరిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. చదువు లేని ఆటో డ్రైవర్లకు అనుభవం ఆధారంగా 50 సంవత్సరాలు లోబడిన వారికి లైసెన్సులు ఇచ్చే విధంగా ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తంజావూరు మురళి, ఆటో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి జి. వాసు, సిఐటియు జిల్లా నేత పి. మునిరాజా,ఆటో యూనియన్ నాయకులు ప్రసాదు, రాము, హేమాద్రి, రవి, వెంకటరెడ్డి, బాదుల్లా, మురగ, దేవరాజులు, గోపి, మంజునాథ్, కుమార్, సాయి, రమణ తదితరులు పాల్గొన్నారు.టి సుబ్రమణ్యం సిఐటియు నగర అధ్యక్షుడులి

# తెలంగాణలోని ఏపీ హెూంగార్డులను రప్పించండి

## -హెూంగార్డులకూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందించాలి



విజయవాడ, ఎల్లో సింగం

తెలంగాణాలో వుంటున్న 400 మంది హెూంగార్డులను మన రాష్ట్రానికి తీసుకు రావాలని, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ), రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మంగళవారం హెూమ్ మంత్రి వంగలపూడి అనితకు వినతిపత్రాన్ని సమర్పించారు. అలాగే వారికి రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ కార్యక్రమాలు వర్తింప చేయాలని కోరారు. తెలంగాణాలో ఉంటున్న మన హెూంగార్డులను కానిస్టేబుళ్ళ నియామకాల్లో పక్కన పెట్టడం వలన చాలా నష్టపోతున్నారని రామకృష్ణ అన్నారు. కుటుంబ కారణాలు, ఆరోగ్య సమస్యలు, విద్యా అవసరాలు, భద్రతా దృష్టితో హెూంగార్డులు తీవ్రంగా బాధపడుతున్నారన్నారు. రాష్ట్ర విభజన సమయంలో హెూంగార్డుల శాశ్వత పరిష్కారం జరిగి ఉండాల్సిందని, కానీ ఇప్పటికీ వారు అనిశ్చితిలో ఉన్నారని కె. రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై హెూమ్ మంత్రిత్వ శాఖ తక్షణం సమగ్ర విచారణ జరిపి, హెూంగార్డుల బదిలీలకు అనుమతించాల్సిందిగా కోరారు. సుమారు 400 మంది హెూంగార్డులు ప్రస్తుతం తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్నారని, రాష్ట్ర విభజన సమయంలో హెూంగార్డుల శాశ్వత పరిష్కారం జరిగి ఉండాల్సిందని, కానీ ఇప్పటికీ వారు అనిశ్చితిలో ఉన్నారని కె. రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై హెూమ్ మంత్రిత్వ శాఖ తక్షణం సమగ్ర విచారణ జరిపి, హెూంగార్డుల బదిలీలకు అనుమతించాల్సిందిగా కోరారు. సుమారు 400 మంది హెూంగార్డులు ప్రస్తుతం తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్నారని,అదే విధంగా ఆంధ్రప్రదేశ్ నుండి కూడా 400 మంది తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరందరినీ వారి సొంత రాష్ట్రాలకు కేటాయించాల్సిందిగా డిమాండ్ చేశారు. హెూంగార్డుల సమస్యలపై హెూమ్ మంత్రి శ్రీమతి అనిత సానుకూలంగా స్పందించటం పట్ల రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

# పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం జులై 29 (ఎల్లో సింగం ప్రతినిధి :

కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో ఉన్న గౌరవ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శీనన్న గారి క్యాంపు కార్యాలయంలో గౌరవ పార్లమెంటు సభ్యులు శ్రీరామ సహాయం రఘురాం రెడ్డి గారి ద్వారా మంజూరి చేయబడిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది

# హుదా ముస్లిం వెల్ఫేర్ ఆధ్వర్యంలో రౌతు కు శుభాకాంక్షలు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ గా నియమితులైన రౌతు రామమూర్తి నాయు డు ను కలిసి హుదా ముస్లిం వెల్ఫేర్ అసో సియేషన్ సభ్యులు మంగళవారం శుభా కాంక్షలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా హుదా ము స్లిం వెల్ఫేర్ అసోసి యేషన్ సభ్యులకు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యుడు రౌతు రామమూర్తి నాయుడు అభినంద నలు తెలియజేశారు.

# పులివర్తి లక్ష్మీ భారతి నివాళులు అర్పించిన గనులు భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

## ఎమ్మెల్యే పులివర్తి నాని పరామర్శించిన మంత్రి కొల్లు రవీంద్ర



పాకాల జూలై 29/ఎల్లో సింగం

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాతృమూర్తి, దివంగత శ్రీమతి పులివర్తి లక్ష్మీ భారతి నివాళులర్పించేందుకు పాకాల మండలం, అదేనపల్లి పంచాయతీ పరిధిలోని పులివర్తివారిపల్లి గ్రామానికి చేరుకున్న గనులు %ఱ% భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పులివర్తి లక్ష్మీ భారతి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించిన మంత్రి కొల్లు రవీంద్ర అనంతరం పులివర్తి నాని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపిన మంత్రి కొల్లు రవీంద్ర.

# ఘనంగా భారతరత్న జె.ఆర్.డి. టాటా జన్మదిన వేడుకలు

విజయవాడ, ఎల్లో సింగం



భారతరత్న జె.ఆర్.డి. టాటా జన్మదిన వేడుకలు జె.ఆర్.డి. టాటా ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఘనంగా జరిగాయి. మంగళవారం కానూరు జె.ఆర్.డి. టాటా ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో జె.ఆర్.డి. టాటా ఐలా సర్వీస్ సొసైటీ ఆఫీసులో మొదటగా ఎపిఐఐసి జోనల్ మేనేజర్ కె.బాలాజీ భారతరత్న జె.ఆర్.డి. టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారరత్న జె.ఆర్.డి. టాటా 121వ జన్మదిన వేడుకలు ప్రారంభించారు.

# అవసరానికి మించి ఎరువులను వాడొద్దు

## జిల్లాలో యూరియా కొరత లేదు

**-నానో యూరియా ఎక్కువగా వినియోగించాలి**
**-జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ కిమిడి నాగార్జున**

విజయనగరం, జూలై 29 : ఎల్లోసింగం ప్రతినిధి
జిల్లాలో వర్షపాతం ఆశాజనకంగా ఉండటం వల్ల ఖరీఫ్ సీజన్ లో ముందుగానే వరినాట్లు వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. అందువల్ల వరిపంట సకాలంలో చేతికందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ముందుగానే వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో, డిసెంబరు నుంచే అపరాలు సాగుచేసుకొనే అవకాశం కలుగుతుందని చెప్పారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో తమ ఛాంబర్ లో మంగళవారం సమావేశాన్ని నిర్వహించి, జిల్లాలోని పంటల పరిస్థితి, ఎరువుల లభ్యతపై సమక్షించారు.గత ఏడాది జూలై నాటికి జిల్లాలో 19 వేల హెక్టార్లలో వివిధ పంటలు సాగయ్యాయని, ఈ సంవత్సరం కూడా సకాలంలో వర్షాలు పడటంవల్ల, ప్రస్తుతం సుమారు 33 వేల హెక్టార్లలో వరినాట్లు వేయడం జరిగిందని అన్నారు. ఈ నెలాఖరుకు 40 వేల హెక్టార్లలో అన్ని పంటలకు నాట్లు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ 40 వేల హెక్టార్లకు సుమారు 30 వేల మెట్రిక్‌టన్నుల యూరి యా అవసరముందని, ఇప్పటివరకు 21 వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులు వినియోగించారని చెప్పారు. ఇంకా జిల్లాలో 6 వేల టన్నుల యూరియా అందుబాటులో ఉందని చెప్పారు. మరో 10 వేల టన్నుల యూరియా జిల్లాకు త్వరలో రానున్నదని, కాబట్టి రైతులు ఎవరూ ఎరువుల విషయంలో ఆందోళన చెందొద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఆశించినంత పంట దిగుబడి రావాలంటే వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన విధంగా మాత్రమే ఎరువులను వాడాలని కలెక్టర్ కోరారు. శాస్త్రవేత్తలు సూచించినట్లు మొదటి విడతగా ఎకరాకు 25 కేజీల యూరియాను మాత్రమే వాడాలని, ముప్పై రోజుల తర్వాత కూడా 25 కేజీలను మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. మొత్తం గా ఎకరాకు 50 కేజీలను మాత్రమే వాడాలని, అంతకంటే ఎక్కువ వాడకూడదని చెప్పారు. దానికి విరుద్ధంగా రైతులు అధిక మోతాదులో యూరియాను వినియోగించడం వలన పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. అలాగే మొక్క జొన్న పంటలో ఎకరాకు వంద కేజీలు యూరియా మాత్రంమే వాడాలని అన్నారు. ఎక్కువ యూరియా వాడకం వల్ల చీడ పీడల ఉధృతి పెరిగి పంట నష్టం జరుగుతుందని అన్నారు.నానో యూరియా (ద్రవపు యూరియా) వినియోగం వలన రైతుకు ఎక్కువ లాభం చేకూరుతుందని చెప్పారు. జిల్లాలో 6 వేల లీటర్లు నానో యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఒక బాటిల్ నానో యూరియా ఒక బస్తా



యూరియా తో సమానం అని అన్నారు. ఎకరాకు ఒక బాటిల్ నానో యూరియా ధర 225 రూపాయలు మాత్రమే నని, దీనిని స్ప్రయింగ్ పద్దతిలో ఉపయోగించాలని అన్నారు. గత రెండు రోజులుగా ఎరువుల దుఖానాలపై విస్తృతంగా దాడులు చేసి, అక్రమంగా నిల్వ ఉంచినవారిపై 6ఏ కేసులను నమోదు చేయడం జరిగిందని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాగే తనిఖీలను నిర్వహించి, అక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.జిల్లా డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున, వ్యవసాయశాఖ జెడి విటి రామారావు, సిపిఓ పి.బాలాజీ, మార్కెఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎన్.వెంకటేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచాన్ని జయించడానికి వైకల్యం అడ్డు కాదు

**-దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది**
**-పర్పుల్ ఫెయిర్ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...
వికలాంగత్వం ఉందని బాధపడకుండా మీకున్న ప్రతిభ ను నిరూపించుకొని ఈ ప్రపంచాన్ని జయించవచ్చని నమ్మకంతో ముందుకు వెళితే దానికి మన కూటమి ప్రభుత్వం ఎప్పుడు మీ అందరికీ అండగా ఉంటుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. దివ్యాంగుల నైపుణ్యాభివృద్ధి పునరావాస మరియు సాధికారత ప్రాంతీయ కేంద్రం, నెల్లూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్ నందు దివ్యాంగుల కోసం పర్పుల్ ఫెయిర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచంలో ఎంతోమంది దివ్యాంగులు ఉన్నారని, వారిలో చాలామంది అనేక రంగాల్లో రాణిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని మన ప్రాంతంలో ఉన్న దివ్యాంగులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. దివ్యాంగులకు పక్రృతి సైతం సహకరిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఓ అద్భుతమైన అవకాశం కల్పించిందని, దీన్ని మీరంతా సద్వినియోగం చేసుకోవడం కోసమే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ కలలను సాకారం చేసుకోవాలని కోరారు. దివ్యాంగులను అన్ని విధాల ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడూ ముందుంటాయని అన్నారు. ఈ ప్రాంతంలోని దివ్యాగలను ఆదుకోవడానికి మన్యం జిల్లాలో గల పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేలు, మంత్రులు మీకు ఎప్పుడు అండగా ఉంటామన్నారు. మన మన్యం జిల్లాలోని దివ్యాంగులకు ఎటువంటి అవసరం వచ్చినా తక్షణమే పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మీరంతా ఆత్మ స్థైర్యంతో ముందుకెళ్లి ఉన్నత శిఖరాలను అధిరోహించి పలువురికి ఆదర్శం కావాలని సూచించారు. అనంతరం పలువురు దివ్యంగ విద్యార్థులు చేసిన సాంస్కృతి నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన దివ్యాంగుల కోసం ఏర్పాటుచేసిన వివిధ రకాల పరికరాల స్టాల్స్ నిర్వహణ చేసిన వారికి, సంబంధిత వైద్య సిబ్బంది సేవలను అభినందిస్తూ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తన సొంత ఖర్చుతో కొనుగోలు చేసిన మెమొంటోలను అందజేశారు. దివ్యాంగుల పట్ల సంబంధిత వైద్య సిబ్బంది చేసిన వైద్య సేవలను అభినందిస్తూ దివ్యాంగులకు ఎప్పుడు అండగా ఉండాలని వారికి మరిన్ని వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, డీఆర్డీఏ, దివ్యాంగుల నైపుణ్యాభివృద్ధి పునరావాస మరియు సాధికారత ప్రాంతీయ కేంద్రం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ్ చంద్రను సత్కరించిన మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...
పార్వతీపురం మున్సిపాలిటీ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు మంగళవారం రాత్రి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవల ప్రభుత్వం జీతాలు పెంచడంతో యూనియన్ అధ్యక్షుడు తాడి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ వర్కర్స్, ఎమ్మెల్యే విజయ్ చంద్ర ను కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర మొదటి నుంచి కార్మికులకు అండగా నిలిచారని, ఆయన సహకారం మరువలేనిదని ఈ సందర్భంగా ఇంజనీరింగ్ వర్కర్స్ పేర్కొన్నారు.

## ఐటీడీఏ క్యాంటీన్ నిర్వహణకు బహిరంగ వేలం



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....
సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ,పార్వతీపురం పట్టణంలోని ఐటీడీఏ క్యాంటీన్ నిర్వహణకు బహిరంగవేలంద్వారా గిరిజన అభ్యర్థులకు కేటాయించడానికి ఆహ్వానిస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాత్సవ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగష్టు 1వ తేదీన క్యాంటీన్ నిర్వహణకు జరగబోయే బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు. క్యాంటీన్ నిర్వహణకు రూ: 30 వేలు ప్రాజెక్టు అధికారి, ఐటీడీఏ పార్వతీపురం పేరున జమ చేయాలని సూచించారు. ప్రతీ నెలా రూ: 2 వేలు అద్దె చెల్లించాలని అన్నారు. ఆసక్తి గల గిరిజన అభ్యర్థులు ఐటీడీఏ క్యాంటీన్ నిర్వహణకు బహిరంగ వేలంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## కలెక్టర్ ను కలిసిన రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు

### ఉద్యోగుల సమస్యలపట్ల సానుకూలంగా స్పందించిన కలెక్టర్ అంబేద్కర్



విజయనగరం, జులై 29ఎల్లోసింగం ప్రతినిధి
జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను, రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు కలిసి పలు సమస్యలను వివరించారు. బొప్పరాజు మంగళవారం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకొని రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. వాటిపై కలెక్టర్ అంబేద్కర్ సానుకూలంగా స్పందించారు. జిల్లా స్థాయి సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బొప్పరాజుతోపాటు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకటరాజేష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాడ్డి గోవింద, సూర్య, తహసీల్దార్ బంగార్రాజు ఇతర యూనియన్ నాయకులు పాల్గున్నారు.

# సామాలమ్మ పండగ వైభవంగా జరిగింది

**-పట్టణమంతా విద్యుత్ దీపాలతో వెలిగాయి**

**-ప్రజలంతా ఘనంగా సంబరాలు చేసుకున్నారు**

**-గిట్టని వారు అసత్య ప్రచారం చేస్తారు**

**-మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

పార్వతీపురం మన్యం జిల్లాలో గల సాలూరు ప్రజల ఆరాధ్య దేవత సామాలమ్మ(శ్యామలాంబ) పండగను అత్యంత వైభవంగ జరుపుకున్నాం, ప్రజలు ఘనంగా సంబరాలు చేసుకున్నారు, పట్టణమంతా విద్యుత్ అలంకరణతో వెలుగొందిందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మంగళ వారం ఉదయం స్థానిక సామాలమ్మ ఆలయ ఆవరణలో శ్యామలాంబ పండగ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అక్యాన అప్పారావు అధ్యక్షతన సమావేశం జరగింది. ఈ సందర్భంగా పండగ నిమిత్తం ప్రజల నుండి సేకరించిన విరాళాలు, ఖర్చుల వివరాలను వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సంధ్యారాణి మొదట అమ్మవారికి పూజలు జరిపించారు. తదుపరి సభికులను ఉద్దే శించిమంత్రి మాట్లాడుతూ అమ్మ వారి పండగను ప్రజలంతా ఎంతో వైభవంగ జరుపు కోగా, విరాళాలు ఇవ్వని వారు, పండగ జరపడం ఇష్టం లేనివారు తప్పుడు ప్రచారం చేసారన్నారు. అంతేకాకుండా కొంత మంది కావాలనే ఒకటి, రెండు వీధుల్లో విద్యుత్ సరఫరా కాకుండా వైర్లు కత్తిరించి ప్రజలు ఇబ్బంది పడేలా చేసారన్నారు. అందుకు తమ వద్ద రుజువులు ఉన్నాయన్నారు. అలాగే విద్యుత్ అంతరాయం కలగకుండా ఉండేందుకు పట్టణ పరిధిలో 21 ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసామని గుర్తు చేసారు. ఇది ఇలా ఉండగా పండగ విషయంలో పురపాలక పాలక వర్గం ఏ మాత్రం సహకరించ లేదన్నారు. రెండు కోట్ల రూపాయలు తెస్తే ఖర్చు పెట్టలేదన్నారు. కుక్కల నియంత్రణకు ఆమోదం తెలిపిన కౌన్సిల్ తాను తెచ్చిన గ్రాంటును ఖర్చు చేసేందుకు ముందుకు రాలేదన్నారు. చివరకు పండగ అనంతరం పట్టణంలో పేరుకు పోయిన చెత్తను తొలగించటానికి కూడా సహకరించ లేదన్నారు. పారిశుధ్య పనులకు సంబంధించి ఏడుగురు ట్రాక్టర్ డ్రైవర్లను మార్చారన్నారు. దానితో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తాము ప్రయివేటు డ్రైవర్లను ఏర్పాటు చేసి చెత్తను తొలగించామన్నారు. అంతేకాకుండా పండగ సందర్భంగా పురపాలక కమిషనర్ ను సైతం బెదిరించారన్నారు.

**విరాళాలు 75.33 లక్షలు - ఖర్చుల 56.50లక్షలు**

శ్యామలాంబ పండగ నిమిత్తం ప్రజల నుండి సేకరించిన విరాళాలు, ఖర్చులు, మిగులును మంత్రి సంధ్యారాణి ప్రకటించారు. మొత్తం ఆరు వందల మంది నుండి 75లక్షల 33వేల 247రూపాయిలు విరాళంగా వచ్చిందన్నారు. అలాగే 56లక్షల 49వేల 849రూపాయలు ఖర్చు అయిందన్నారు. కాగా 18లక్షల 83వేల 398రూపాయిలు



మిగిలిందని, ఈ సొమ్ము బ్యాంకులో ఉందన్నారు. అదేవిదంగా ఎండోమెంట్ ద్వార 12లక్షలు సమకూరగా రెండు లక్షలు వారి ఖాతాలో ఉంచుకొని, మిగిలిన సొమ్మును ఆలయ అభివృద్ధి కోసం ఇవ్వాలని అడిగామన్నారు. అలాగే రానున్న పురపాలక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుస్తుందన్నారు. రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉన్నందున పురపాలక సంఘాన్ని అభివృద్ధి చేసుకుందా మన్నారు. అదే సమయంలో అక్కడే ఉన్న మాజీ కౌన్సిలర్ కొల్లి వెంకట రమణ కలుగజేసుకొని ఇక్కడ రాజకీయాలేందుకని అడగ్గా, సీఐ అతన్ని అక్కడ నుండి బయటకు తీసుకు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో సాలూరు జమిందారు విక్రమ చంద్ర సన్యాసిరాజు, నిమ్మాది తిరుపతి రావు(చిట్టి) కూనిశెట్టి భీమ, కేతిరెడ్డి చంద్ర, యాసర్ల అప్పారావు, మండల ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు..

## పెదబొండపల్లి గ్రామంలో ఎమ్మెల్యే విజయ్ చంద్రకు అపూర్వ స్వాగతం

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...



సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం కోసం పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కు మంగళవారం అపూర్వ స్వాగతం లభించింది. వందలాది మంది ప్రజలు ఊరి పొలిమేర్లలో బాణాసంచా కాల్పులు, పూల వర్షం కురిపించి తమ అభిమాన నాయకుడికి ఘన స్వాగతం పలికారు. అభిమానులు తమ ప్రియతమ నాయకుడిని మేళ తాళాలతో గ్రామంలోకి తోడ్కొని వెళ్లగా, వారి అభిమానానికి ముగ్ధుడైన ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రజలతో కలిసి నృత్యం చేసి వారిని ఉత్సాహపరిచారు. గ్రామంలోని వీధుల్లో తిరిగి ప్రజలను కలిసి గత ఏడాదికాలంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరించి ఇంకా ఏ ఏ కార్యక్రమాలు చేపట్టాలి అనే అంశంపై ప్రజాభిప్రాయం సేకరించారు. గ్రామంలో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కు మహిళలు కుంకుమ దిద్ది, హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయ్ చంద్ర మాట్లాడుతూ రాష్ట్రాన్ని సస్యశ్యామలు చేయడం పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా చంద్రబాబు పాలన సాగుతుందని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి క్యూ కడుతున్నారంటే చంద్రబాబు సామర్థ్యం తెలుస్తోందని వెల్లడించారు. పి 4 విధానంలో నిరుపేదలు లేని సమాజాన్ని ఆవిష్కరించడానికి కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని స్పష్టం చేశారు. పెద్ద బొండపల్లి ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని, ఈ గ్రామాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇన్ స్పైర్ మనక్ పోస్టరును విడుదల చేసిన కలెక్టర్

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి.,.



ఇన్ స్పైర్ మనక్ (మిలియన్ మైండ్స్ ఆగ్మెంటింగ్ నేషనల్ ఆస్పిరేషన్స్ అండ్ నాలెడ్జ్ ) అవార్డ్స్ నామినేషన్లు - 2025 పోస్టరును జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ విడుదల చేశారు. పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజకుమార్, సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయ కర్త ఆర్.తేజేశ్వరరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి డా. టి.కనకదుర్గ, ఇతర అధికారులు భాగస్వామ్యం అయ్యారు. పాఠశాల విద్యార్థులలో ఆవిష్కరణ మరియు సృజనాత్మకత సంస్కృతిని పెంపొందించడానికి సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. 6 - 12వ తరగతుల పాఠశాలల ప్యార్థుల నుంచి మొదటి ఐదు వినూత్న ఆలోచనలను 2025 సెప్టెంబర్ లోగా ఇన్స్పైర్ మనక్ స్కీమ్ వెబ్ పోర్టల్ ద్వారా సమర్పించవచ్చు.

## పాఠశాల, కళాశాలల్లో ప్రవేశాలు ప్రధానం

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....




పార్వతీపురం మన్యం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు ప్రధానమని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ విద్యా శాఖాధికారులను తేల్చిచెప్పారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రవేశాలు తక్కువగా వుందని, ప్రవేశాలకు ఇంకా గడువు ఉన్నందున, విద్యార్థులు చేరేలా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అన్నారు. ఈ నెలాఖరు నాటికి ఒకటి,ఆరు,పదకొండు తరగతుల్లో ప్రవేశాలు పెరగాలని స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పాఠశాల విద్యపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్క విద్యార్థి కూడా ఆరు బయట తిరగ రాదని, ప్రభుత్వం అందిస్తున్న విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులను తల్లిదండ్రులకు ఎవివరించి విద్యార్థులు చేరేలా చొరవ తీసుకోవాలని అన్నారు. సమయానుకూలంగా పాఠశాలలు తెరవాలని, ప్రతీ తరగతికి ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. సెలవుపై ఉపాధ్యాయులు వెళ్లినట్లయితే తాత్కాలికంగా సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రతీ పాఠశాల, కళాశాలలో విద్యుత్, తాగునీరు, మౌలిక సదుపాయాలు కచ్చితంగా ఉండాలని, ఉత్తీర్ణత శాతం పెరగాలని పేర్కొన్నారు. ముఖ్యంగా జిఎల్ పురం, సాలూరు, పార్వతీపురం, పాలకొండ, సీతంపేట మండల విద్యా శాఖాధికారులు ప్రవేశాలపై దృష్టి సారించాలని అన్నారు. ఆధార్ సమస్యలు ఉన్న చోట్ల వాటిని పరిష్కరించి విద్యార్థులను చేర్పించాలని తెలిపారు. జిల్లాలో విద్యార్థుల హాజరు శత శాతం ఉంటుందని, విద్యార్థులు హాజరు కానట్లయితే అందుకు గల కారణాలు తెలుసుకొని పరిష్కారం చూపాలని అన్నారు. మై స్కూల్ - మై ప్రైడ్ ప్లస్ లో ప్రత్యేక అధికారులకు మరిన్ని బాధ్యత లను అప్పగిస్తున్నట్లు చెప్పారు. గతంలో చేపట్టిన కార్యక్రమాలతో పాటు ప్లస్ లో అనిమియా, అకడమిక్ విద్యపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో జిల్లావిద్యాశాఖాధికారి బి.రాజ్ కుమార్, ఏడీ జి.రమాదేవి, సమగ్ర శిక్ష ఏపీసీ ఆర్.తేజేశ్వరరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వై.నాగేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ డీడీ ఆర్.కృష్ణవేణి, ఐసీడిఎస్ పీడీ డా. టి.కనక దుర్గ, బీసీ సంక్షేమ శాఖాధికారి ఇ.అప్పన్న, మండల విద్యా శాఖాధికారులు, ప్రిన్సిపాల్స్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను లక్ష్యాలు సాధించాలి

సీతంపేట జూలై 29 (ఎల్లో సింగం)

ఇంటి పన్నుల వసూళ్ల లక్ష్యాలను అధికారులు అధిగమించాలని జిల్లా పంచాయతీఅధికారి కొండలరావు అన్నారు. మంగళవారం సీతంపేటలో పర్యటించిన ఆయన సిబ్బందితో ˇమావేశం నిర్వహించారు. ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని, ఇంటింటికి చెత్తసేకరణ తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. తడి, పొడి చెత్త వేరు చేయాలన్నారు. వర్మీకం పోస్టుయారుచేస పంచాయతీలకు ఆదాయం తీసుకురావాలన్నారు .గ్రామపంచాయతీ పరిపాలనపై సమీక్షించారు. 2025 - 26 సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు వర్మీకం పోస్టుయారుచేస పంచాయతీలకు ఆదాయం తీసుకురావాలన్నారు .గ్రామపంచాయతీ పరిపాలనపై సమీక్షించారు. 2025 - 26 సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు మదింపుప్రక్రియపై తగు సూచనలు సలహాలు ఇచ్చారు. రికార్డులు పరిశీలించారు. వీధిలైట్లు గురించిఆరా తీశారు. 14వ ఆర్థిక నిధులు ఖర్చులు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలోడిప్యూటీ ఎంపిడిఒ కె.సత్యం, డిపిఆర్సి, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి బి.రామకృష్ణతదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి ఇల్లు

## ఎస్ఎస్ఎల్ఆర్ ఏడీ ఆర్.గోవిందరావు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....

జిల్లాలో అర్హత గల ప్రతీ ఒక్క కుటుంబానికీ రానున్న రెండేళ్లలో ఇల్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సర్వే, భూనమోదు విభాగం అదనపు సంచాలకులు ఆర్.గోవిందరావు తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ, రీసర్వే, పీజీఆర్ఎస్, హౌసింగ్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇల్లు ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యమని, ఆ దిశగా రానున్న రెండేళ్లలో ఇంటి స్థలాలను కేటాయించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల భూమిని పంపిణీ చేయాల్సి ఉందని, అందుకు తగిన విధంగా చర్యలు చేపట్టాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. 2019 కన్నా ముందే అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి రెగ్యులరైజేషన్ పూర్తి చేయాలని, ఈ ప్రక్రియను ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ హేబిటేషన్లలో స్మశాన వాటికకు వెళ్లే దారి లేక అవస్థలు పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, ఉపాధి హామీ పథకం నిధులతో వాటికి రహదారులను చేపట్టాలన్నారు. అలాగే ఆక్రమణకు గురైన ఉపాధి హామీ పథకం నిధులతో వాటికి రహదారులను చేపట్టాలన్నారు. అలాగే ఆక్రమణకు గురైన స్మశాన వాటికల స్థలాలను గుర్తించి, ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిని తిరిగి పొందాలని, దీనికోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పరిష్కరించాలని కోరారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన ప్రతీ అర్జీపై తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పీజీఆర్ఎస్ ఎండార్స్ మెంట్ పక్కాగా ఉండాలని, అర్జీల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి త్వరితగతినపరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న రీసర్వే-2 డిశంబరు 27 నాటికి పూర్తి కావాలని తెలిపారు. సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక రెవిన్యూ శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాల వివరాలు, లక్ష్యాలు, ప్రగతి నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అదనపు సంచాలకులకు వివరించారు. ఈసమావేశంలో ఐటీడీఎల ప్రాజెక్ట్ అధికారులు అశుతోష్ శ్రీవాస్తవ, సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, డీఆర్వో కె.హేమలత, కుమార్ రెడ్డి, డీఆర్వో కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్లు డా. పి.ధర్మచంద్రారెడ్డి, ఎస్.దిలీప్ చక్రవర్తి, రెవిన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి ఎఎంసి సేవలు - ఎమ్మెల్యే

సీతంపేట జూలై 29 (ఎల్లో సింగం)

వ్యవసాయ మార్కెట్ కమిటీ సేవలు రైతులందరికీఅందుబాటులో తెచ్చేలా చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే నిమ్మకజయకృష్ణ అన్నారు, ఎఎంసి చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి ప్రమాణ స్వీకారకార్యక్రమం మంగళవారం పాలకొండలో ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ తోటపల్లి ప్రాజెక్టుకు గతంలో ఉన్న టిడిపి ప్రభుత్వంరూ.195 కోట్లు కేటాయిస్తే వైసిపి హయాంలో కేవలం 6శాతం పనులుమాత్రమే జరిగాయన్నారు. వీరఘట్టం మండలం పాలమెట్ట ఛానల్ కుతాను రూ.10 లక్షలు మంజూరు చేస్తే ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్సీ పనులుప్రారంభించడం విడ్డూరంగా ఉందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శికె.అప్పలనాయుడు మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారికి ప్రభుత్వంగుర్తింపు ఇస్తుందన్నారు. బిడ్డక సంధ్య రాణికి ఎఎంసి పదవి రావడమేఇందుకునిదర్శనమన్నారు.ఇప్పటికీకొంతమందివ్యక్తులుపార్టీలోఅ రాచకశక్తుల్లాఉండిఇబ్బందిపెట్టేచర్యలకుపాల్పడుతున్నారన్నారుకొంతమంది వ్యక్తులు సీతంపేట మండలంలో వైసిపికి మెజార్టీ తగ్గించడానికి తామేకారణమని చెప్పుకుంటున్నప్పటికీ సంధ్యారాణి ఆమండలంలో కష్టపడి పనిచేశారన్నారు. ఈకార్యక్రమంలో నగర పంచాయతీ సమన్వయకర్త పల్లాకొండలరావు, ఎంపిపి బొమ్మల భాను, నగర పంచాయతీ చైర్మన్ ఆకులమల్లేశ్వరి, పట్టణ టిడిపి అధ్యక్షులు గంట సంతోష్ కుమార్, ఎఎంసి మాజీచైర్మన్ పుదులాపు కృష్ణమూర్తి మరియు సీతంపేట పాలకొండ వీరఘట్టం భామిని మండలాలకూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .



# క్యాంటీన్ కి వచ్చే ప్రతి ఒక్కరికీ ఆహారం అందించేందుకు

### అక్షయ పాత్ర సిబ్బంది చర్యలు తీసుకోవాలి

గుంటూరు, జూలై 29 (ఎల్లో సింగం)

అన్నక్యాంటీన్లను పేదల ఆకలి తీర్చే అన్నపూర్ణగా ప్రజలు ఆదరిస్తున్నారని, క్యాంటీన్ కి వచ్చే ప్రతి ఒక్కరికీ ఆహారం అందించేందుకు అక్షయ పాత్ర సిబ్బంది చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం అమరావతి రోడ్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో ఏర్పాటు చేసిన 7 అన్న క్యాంటీన్లకు ప్రతి రోజు ఆహారం కోసం వచ్చే వారి సంఖ్య పెరుగుతూ ఉందన్నారు. అక్షయపాత్ర సిబ్బంది ప్రతి రోజు ఇండెంట్ రూపొందించేప్పుడు క్యాంటీన్ కి వచ్చే వారికి ఆహారం అందలేదని ఫిర్యాదు రాకుండా చూడాలన్నారు. అలాగే జిఎంసి నుండి క్యాంటీన్ల వారీగా విధులు కేటాయించిన నోడల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మౌలిక వసతులు కల్పించాలన్నారు. క్యాంటీన్లలో శుచి, శుభ్రత పాటించాలని స్పష్టం చేశారు.

# ఉత్తరాంధ్రలో ఇకపై నిరంతర సమీక్షలు

**-జనసేనలో కార్యకర్తలకే ప్రథమ ప్రాధాన్యం**

**-కార్యకర్తల సంతోషమే మా సంతోషం**

**-ఉత్తరాంధ్రలో పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్నాం**

**-ఉమ్మడి విజయనగరం జిల్లా కార్యవర్గం సమావేశంలో ఎమ్మెల్సీ, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు**

**-"జనసేన పార్టీలో ప్రథమ ప్రాధాన్యం కార్యకర్తలకే ఉంటుందని, కార్యకర్తల సంతోషమే మా సంతోషం.."**

అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :

అని, ఇకపై ప్రతీ నెలా ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి నిరంతర సమీక్షలు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా మంగళవారం విజయనగరంలో జరిగిన ఉమ్మడి విజయనగరం జిల్లా సమావేశంలో నాగబాబు జనసేన నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. త్వరలో ఉత్తరాంధ్రలో పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. కూటమి పార్టీలైన జనసేన, బీజేపీ, తెలుగుదేశంకార్యకర్తలు, నాయకులు అందరం స్నేహితుల్లా కలసి మెలసి ముందుకు సాగాలని, పవన్ కళ్యాణ్ ఎలాంటి ఆలోచనలతో కూటమి ఏర్పాటుకు బీజం వేశారో ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం దక్కించుకోవాలని అన్నారు. ఉపాధి హామీ పనుల్లో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, అలాంటి సంఘటనలు ఎదురైతే పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి సోషల్ అడిట్ నిర్వహిస్తామని తెలిపారు. మహిళలకు గౌరవం ఇవ్వడం అనేది ప్రతీ ఒక్కరి కర్తవ్యంగా భావించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు పరస్పరం ఎక్కువసార్లు కలవడం, సామాజిక అంశాల గురించి చర్చించడం, ప్రభుత్వ కార్యకలాపాల గురించి అవగాహన పెంపొందించుకోవడం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం, జనసేన ఎదుగుదల గురించి చర్చించడం ద్వారా ఆశించిన ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. పనులను సమర్ధవంతముగా పూర్తి చేసే వారితో చర్చిస్తూ, వారు ఆ పనులను ఎలాంటి విధానాలతో చక్కదిద్దారో తెలుసుకొని అలాంటి విధానాలను అనుసరిస్తూనే వినూత్న రీతిలో ముందుకు సాగుతూ ఫలితాలు సాధించాలని సూచించారు. ఒకరితో ఒకరు కలిసికట్టుగా పని చేస్తే చాలా సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. గౌరవం ఇచ్చి పుచ్చుకోవడం అనేది చాలా ముఖ్యమైనదని, ఒకరిని ఒకరు గౌరవించుకుంటు ముందుకు సాగితే ప్రతికూలమైన ఫలితాలు సాధించవచ్చని నాగబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం మాధవి, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్విని, మహిళా రీజినల్ కో ఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీ, విజయనగరం జిల్లాకు చెందిన పీ.ఓ.సీ.లు విసినిగిరి శ్రీనివాసరావు, గిరడా అప్పలస్వామి, ఆదాడ మోహన్ రావ్, మర్రాపు సురేష్, కంద్రక మల్లేశ్వర రావు, వబ్బిన సత్తిబాబు, స్థానిక నాయకులు అవనపు విక్రమ్, గురాన అయ్యలు, ఉమ్మడి విజయనగరం జిల్లాకు చెందిన అన్ని మండలాల అధ్యక్షులు, వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.



# దసరా ఉత్సవాల విజయవంతానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం

-ఉత్సవాల నిర్వహణలో అధికారులు సమన్వయం కీలకం
-సామాన్య భక్తుల సంతృప్తికే తొలి ప్రాధాన్యత
-సాంకేతికత, ఏఐ టూల్స్ వినియోగానికి సన్నద్ధం
-భక్తులకు మధురానుభూతి కలిగించేలా ఈ ఏడాది దసరా ఉత్సవాలు
-జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు



విజయవాడ,ఎల్లో సింగం ప్రతినిధి....
ఇంద్రకీలాద్రిపై గతేడాది దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు విజయవంతాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరింత మిన్నగా సామాన్య భక్తులకు తొలి ప్రాధాన్యతనిస్తూ ప్రణాళిక ప్రకారం భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సాంకేతికత, ఏఐ టూల్స్ అనుసంధానంతో భక్తులకు మధురానుభూతి కలిగించేలా ఈ ఏడాది దసరా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబులు తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు 11 రోజులపాటు జరగనున్న దసరా ఉత్సవాలపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారుల సమావేశం జరిగింది. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆలయ ఈవో వీకే శీనానాయక్ తదితరులు హాజరైన సమావేశంలో రెవెన్యూ, దేవాదాయ, పోలీస్, వీఎంసీ, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్యం, విద్యుత్, రవాణా, ఆర్ అండ్ బీ, సమాచార, పౌర సంబంధాలు తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ప్రత్యేక పూజలు, ఉత్సవాలు, అమ్మవారి అలంకరణలు, భక్తుల క్యూలైన్లు, బ్యారికేడింగ్, ఆన్‌లైన్, కరెంట్ బుకింగ్ కౌంటర్లు, పార్కింగ్, మంచి నీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఘాట్ల వద్ద షవర్ల ఏర్పాటు, భద్రతా వ్యవస్థ, ప్రసాదాల తయారీ, పంపిణీ, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, వైద్య శిబిరాలు, పాస్‌ల జారీ, సూచిక బోర్డుల ఏర్పాటు తదితరాలపై చర్చించి.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ఏటా దసరా ఉత్సవాలకు విజయవాడ వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోందని.. ఈ ఏడాది రోజుకు దాదాపు లక్ష మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చే అవకాశముందని.. అదేవిధంగా మూలా నక్షత్రం రోజున దాదాపు 1,50,000 నుంచి రెండు లక్షల వరకు భక్తులు రావొచ్చన్నారు. రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తులు వస్తారని.. ఎంతమంది నగరానికి వచ్చినా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. నిరంతర పర్యవేక్షణకు 24 గంటలూ సేవలందించే కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని.. ప్రతి శాఖ నుంచి ఒక అధికారి ఈ కంట్రోల్ రూమ్‌లో ఉంటారన్నారు. ఉత్సవాల రోజుల్లో ప్రత్యేక లక్ష కుంకుమార్చన, చండీహోమం తదితర విశేష పూజా కార్యక్రమాలకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. భక్తులకు కల్పించిన ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం జరుగుతుందన్నారు. క్యూ లైన్లు, లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం, పారిశుద్ధ్యం, తాగునీరు.. ఇలా ప్రతి అంశంపైనా ప్రత్యేక దృష్టిపెట్టనున్నట్లు తెలిపారు. దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ నేపథ్యంలో అవసరం మేరకు ఇతర జిల్లాల సిబ్బంది సేవలను కూడా వినియోగించనున్నట్లు వెల్లడించారు. సమన్వయ శాఖల అధికారుల కీలక భాగస్వామ్యంతో దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని, సెప్టెంబర్ 20 నాటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి, సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

**డ్రోన్లు, సీసీ కెమెరాలతో పటిష్ట పర్యవేక్షణ: సీపీ రాజశేఖరబాబు**

గతేడాది దసరా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని, ఆ సమయంలో గుర్తించిన చిన్నచిన్న లోపాలను సరిదిద్ది ఈ ఏడాది కూడా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గట్టి ఏర్పాట్లు చేసి విజయవంతం చేయనున్నట్లు సీపీ ఎస్వీ రాజశేఖరబాబు పేర్కొన్నారు. గతేడాది మూడు నాలుగు డ్రోన్లు మాత్రమే ఉన్నాయని.. ఈసారి 42 డ్రోన్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా విజయవాడ కమిషనరేట్ పరిధిలో దాదాపు అయిదు వేల సీసీ కెమెరాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ-డిప్లాయ్‌మెంట్ యాప్‌తో పాటు అస్త్రం ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ యాప్ వంటివి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ట్రాఫిక్, పార్కింగ్ పరంగా ఇబ్బందిలేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ యాప్ వంటివి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ట్రాఫిక్, పార్కింగ్ పరంగా ఇబ్బందిలేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. విజయవాడ ఉత్సవ్ కూడా జరగనున్న నేపథ్యంలో వచ్చే 50 రోజులుపాటు సమన్వయ సమావేశాలు, క్షేత్రస్థాయి సందర్శనలతో ఆధ్యాత్మిక వాతావరణంలోఉత్సవాలను విజయవంతం చేసేందుకుకృషిచేయనున్నట్లు రాజశేఖరబాబు తెలిపారు.

**భక్తుల మనోభావాలకు అనుగుణంగా: ఈవో వీకే శీనానాయక్**

ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కనకదుర్గమ్మ అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రభుత్వ మార్గదర్శకాలు, కలెక్టర్ వారి నేతృత్వంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వీకే శీనానాయక్ తెలిపారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఉత్సవాల నిర్వహణకు సమన్వయ శాఖల అధికారులతో కలిసి కృషిచేయనున్నట్లు శీనా నాయక్ పేర్కొన్నారు. సమావేశంలో ఆలయ స్థానాచార్యులు వి.శివ ప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకులు ఎల్.దుర్గాప్రసాద్, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీసీపీ కేజీవీ సరిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలలో మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన నిడదవోలు వాసులు

-తిరుమల శ్రీవారి సేవలో నిడదవోలు సేవకులు విశేష సేవలు అందిస్తున్నారని అభినందన
-మూలవిరాట్ కు నిర్వహించే ప్రసిద్ధమైన అర్చనసేవలో పాల్గొన్న అనంతరం తిరుమలలో వేణుగోపాల స్వామి ఆలయాన్ని కుటుంబసమేతంగా సందర్శించిన మంత్రి దుర్గేష్



తిరుమల, ఎల్లో సింగం ప్రతినిధి....
తిరుమలలో పర్యటిస్తున్నపర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను శ్రీవారి సేవ నిమిత్తం తిరుమలకు వచ్చిన నిడదవోలుకు చెందిన ఓ మహిళా బృందం కలిసింది. ఈ సందర్భంగా తిరుమలలో తోటి యాత్రికులకు నిస్వార్థంగా ఉచిత సేవను అందిస్తూ అధ్యాత్మిక భావంలో మునిగితేలుతున్న నిడదవోలుకు చెందిన మహిళా బృందాన్ని మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. ఈ సందర్భంగా వారు ఆనందం వ్యక్తం చేశారు. లక్షలాదిగా తిరుమలకు తరలివచ్చే భక్తులందరూ స్వచ్ఛంద సేవలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.అంతకుముందు మూలవిరాట్ కు నిర్వహించే ప్రసిద్ధమైన అర్చనసేవలో పాల్గొన్న అనంతరం తిరుమల నుండి పాపవినాశనం వెళ్లే దారిలో వేణుగోపాల స్వామి ఆలయాన్ని కుటుంబసమేతంగా మంత్రి దుర్గేష్ దర్శించుకున్నారు. తిరుమల వేంకటేశ్వర స్వామి చెంతన నిర్వహించిన సేవలో పాల్గొనడం తనకు కలిగిన అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కు తితిదే అధికారులు ఘన స్వాగతం పలికారు.

## రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉంది



గుంటూరు, ఎల్లో సింగం ప్రతినిధి....
రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. ఆప్కాస్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచిన నేపధ్యంలో సదరు ప్రభుత్వ జీ.ఓ ను నేడు జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమోదించిన సందర్భంగా మంగళవారం “ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మునిసిపల్ ఇంజనీరింగ్ %-% టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్” నాయకులు, కార్మికులు మేయర్ గారిని ఆయన ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలియచేశారు.ఈ సందర్భంగా యునియన్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆప్కాస్ ఉద్యోగులకు వేతనాలు పెంచుతూ జీ.ఓ నెం. 124 %ఋ%. 21.5.2025 న విదుల చేసిందని, సదరు జి.ఓ. ను నేడు నగర పాలక సంస్థలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమోదించినందుకు మేయర్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ సందర్భంగా గారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందని, వారి వినతులను అర్ధం చేసుకొని వారికి వేతనాలు పెంచిదన్నారు. అదేవిధంగా నగర పాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు నగరాభివృద్దికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు, యూనియన్ నగరపాలక సంస్థ కమిటీ ప్రధాన కార్యదర్శి రాయపూడి కోటి బాబు , కార్యనిర్వాహక అధ్యక్షుడు గాలి యేసు బాబు, సంయుక్త కార్యదర్శి వేపూరి రవిశంకర్, రమాదేవి, ఎస్తేరు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా పరిసర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి

విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి....
ఎగువ ప్రాజెక్టుల నుంచి డి భారీగా వరద నీరు వస్తున్నందున.. పులిచింతల ప్రాజెక్టు నుండి ప్రకాశం బ్యారేజీకి 65,000 క్యూసెక్కుల వరద నీరు విడుదలవుతోందని.. ఇది మూడు లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశముందని.. ఈ నేపథ్యంలో కృష్ణా పరిసర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలకు అవగాహ కల్పించాలని ఆదేశించారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in